https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సార్థ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 17 సంచిక : 288 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ ఆదివారం, ఆగస్టు,16, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

### తెలంగాణలో సంక్షేమమే

# మా ప్రభుత్వ లక్ష్యం

## గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్టు 15: సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో



కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ౹ ధరాజని ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### ఒక గంట సమయం ఇవ్వండి..

# యువతను కోరిన మోదీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 15:**'దిమాగీ నక్సల్స్' ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని, సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ప్రధాని మోదీ తెలిపారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని మోదీ సూచించారు. 3,500 మందికి పైగా భద్రతా సిబ్బంది నక్సలిజం పోరాటంలో అమరుల య్యారని, ఇది యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయిన వారికంటే ఎక్కువని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు. 'నేను అందరినీ ఒక సాయం చేయాలని అడుగుతున్నాను. జనగణన విషయంలో ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో మీరు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం' అని మోదీ పేర్కొన్నారు. ఎర్రకోట వేదికగా



ప్రధాని మోదీ యువతకు తీపి కబురు చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. గడిచిన కొన్నేళ్లలో దేశంలో 650కి పైగా కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతీయ విద్యా విధానం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా భారత్‌లోకి వస్తున్నాయని, మన యువత స్వదేశంలోనే విదేశీ డిగ్రీలు పొందే అవకాశం లభించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# విలీనంపై సీఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 15:**జమ్మూ కశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు, రాష్ట్ర హోదా ఉపసంహరణ 2019లో జరగకపోయి ఉంటే.. పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలే స్వచ్ఛందంగా తిరగబడి జమ్మూ కశ్మీర్‌లో విలీనమయ్యేవారని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీనగర్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని, మాట్లాడిన ఆయన.. 1947లో పాకిస్థాన్ గిరిజన దండయాత్రను తిప్పికొట్టి భారత్‌లో చేరాలని కశ్మీర్ ప్రజలు తీసుకున్న నిర్ణయం సరైనదేనని ౹ాశీఖలోని ప్రస్తుత పరిస్థితులు రుజువు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలపై జరుగుతున్న దాచకాన్ని చూసి తాను ఎంతో వేదనకు గురవుతున్నానని అబ్దుల్లా అన్నారు. 1947లో భారత సైన్యం అడుగుపెట్టడానికి ముందే, తన తాత, అప్పటి జమ్ము కశ్మీర్ మొదటి ప్రధాని షేక్ మొహమ్మద్ అబ్దుల్లా నాయకత్వంలో పాక్ దండయాత్రను ఎదుర్కొన్న కశ్మీరీల త్యాగాలను ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "సరిహద్దు అవతలి పరిస్థితులను చూసినప్పుడు, నాటి మన పూర్వీకులు చెప్పిన 'దాడి చేసేవారా.. హెచ్చరిక! మేం కశ్మీరీలం సిద్ధంగా ఉన్నాం' అనే నినాదం ఎంత నిజమో అర్థమవుతోంది" అని వ్యాఖ్యానించారు. "2019లో జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హోదాను, ప్రత్యేక హోదాను రద్దు చేయకపోతే.. ఈ రోజు౹ాశీఖ ప్రజలు జమ్మూ కశ్మీర్‌తో పునరేకీకరణ కోసం తిరుగుబాటు చేసి ఉండేవారని నేను ఖచ్చితంగా చెప్పగలను. సరిహద్దు అవతలి భాగం రోజు మనతో చేరుతుందనే ఆశతోనే శాసనసభలో ఆ ప్రాంతానికి ప్రత్యేక స్థానాలను ఖాళీగా ఉంచాం" అని ఒమర్ అబ్దుల్లా వివరించారు.



# ఇండియాకు శుభాకాంక్షల వెల్లువ..

## ఇండిపెండెన్స్ డే విషెస్ చెప్పిన ప్రపంచ దేశాధినేతలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 15:**80వ స్వాతంత్ర్య దిన వేడుకల్ని ఇండియా శనివారం ఘనంగా జరుపుకొంది. ఈ సందర్భంగా ఇండియాకు ప్రపంచ దేశాలు, దేశాధినేతలు కూడా స్వతంత్ర్య దిన శుభాకాంక్షలు తెలిపారు. రష్యా, ఇజ్రాయెల్, సింగపూర్, అమెరికా, చైనా, నేపాల్, భూటాన్, మాల్దీవ్స్ సహా వివిధ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అలాగే, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మార్కోన్ వంటి దేశాధినేతలు ఇండియాకు విషెస్ చెప్పారు.ఇండియా, రష్యా మధ్య స్నేహం ఇలాగే కొనసాగుతుందనే విశ్వాసం ఉందని పుతిన్ ఆకాంక్షించారు. ఇండియా, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ అన్నారు. సింగపూర్ అధ్యక్షుడు థర్మాన్ షణ్ముగరత్నం, నేపాల్ తరఫున ప్రధాని బాలెంద్ర షా, మాల్దీవ్స్ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు వంటి దేశాధినేతలు ఇండియాకు శుభాకాంక్షలు తెలిపారు.



### వందేమాతరం గీతాన్ని అడ్డుకున్న సోనియా గాంధీ..?

# ఇరకాటంలో కాంగ్రెస్ అధినేత్రి

**న్యూఢిల్లీ,ఆగస్టు 15:**దేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ కాంగ్రెస్ అగ్రనేత, సీపీపీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం 'వందేమాతరం' గీతాలాపన జరుగుతుండగా.. ఆమె గేయాన్ని మధ్యలో ఆపాలంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి. జాతీయ గేయం కొనసాగుతుండగానే సోనియా గాంధీ 'ఆపండి' అంటూ చేతులతో సైగలు చేయడం, పక్కనే ఉన్న మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీలతో అసహనంగా వాదించడం, ఆ వెంటనే నిర్వాహకుడిని పిలిచి గీతాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్లు ఉన్న వీడియో వైరల్‌గా మారింది. జాతీయ గేయం ఆలాపనను అవమానించేలా మధ్యలోనే అడ్డుకోవడంపై నెటిజన్లు, విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి.



దేశ స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణవాయువు గా నిలిచిన 'వందేమాతరం' పట్ల కాంగ్రెస్ అగ్ర నాయకత్వానికి ఉన్న గౌరవం ఇదేనా అంటూ నెట్టింట ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం..

## ఐదుగురు సైనికులు గల్లంతు

అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శుక్రవారం సాయంత్రం వేర్వేరు జిల్లాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతవగా, నలుగురు కూలీలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడమే ఈ దుర్ఘటనలకు ప్రధాన కారణం. దిబాంగ్ వ్యాలీ జిల్లాలోని పసు పానీ ఆర్మీ క్యాంపులో ఈ ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కారణంగా వచ్చిన ఆకస్మిక వరద, 5వ గ్రెనేడియర్‌కు చెందిన రెండు షెల్టర్లను ముంచెత్తింది. ఈ వరద ఉధృతిలో ఏడుగురు సైనికులు కొట్టుకుపోగా, వారిలో ఇద్దరిని సిబ్బంది సురక్షితంగా రక్షించారు. గల్లంతైన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు, అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో మరో దుర్ఘటన చోటుచేసుకుంది. కియోజరింగ్-బయాచింగ్ రహదారి నిర్మాణ పనుల వద్ద కొండచరియలు విరిగి పడ్డాయి. ఈ శిథిలాల కింద పలువురు చిక్కుకోగా, నలుగురు కార్మికులు మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు.





# 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా

## వివిధ కాలనీలల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నకాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి



మహేశ్వరం,ఆగస్టు 25 (డీకే చాటింపు) మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బిచిలుక ఉపేందర్ రెడ్డి ఐ టి డి ఇ ఎస్ కో ఆపరేటివ్ సొసైటీ, గ్లోబల్ మైండ్స్ గ్రూప్ అఫ్ స్కూల్స్ అల్కాపురి కాలనీ,మార్గదర్శి కాలనీ సంక్షేమ సంఘం, ఎస్బిఐ బ్యాంక్ దగ్గర ఆటో స్టాండ్, అల్కాపురి కాలనీ,జ్ఞాన సరస్వతి దేవాలయం ఆర్చ్, టెలిఫోన్ కాలనీ,వాసవి కాలనీ ప్రధాన రహదారి,
అల్కాపురి కాలనీ సంక్షేమ సంఘము, అల్కాపురి పార్క్,ఉర్దూ మీడియం స్కూల్. ఎన్టీఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తామహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో, ఎన్టీఆర్ నగర్, వైయస్సార్ చౌరస్తాబి. లల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి స్వతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు



మంచిర్యాల్ (డీకే చాటింపు),ఆగస్టు 15:భారతదేశ స్వాతంత్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం, తెలంగాణ గీతాలాపనలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి సందేశాన్ని అందించారు. అనంతరంఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. జిల్లాలోని 892 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 100కోట్ల 10లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కును మంచిర్యాల జిల్లా సమాఖ్య సభ్యులకు అందజేశారు.
పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకంలో 18 మంది లబ్ధిదారులకు 46 లక్షల 72 వేల 346 రూపాయల చెక్కును అందజేశారు.
స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అ ందరినీ అలరించాయి. వేడుకలకు హాజరైన అధికారులు, ప్రముఖులు,మీడియా, ప్రజల కొరకు గ్యాలరీ,త్రాగునీరు, పారిశుద్ధ్యం ఇతర కార్యక్రమాల ఏర్పాట్లు సమర్ధవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి.. జిల్లాకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

- రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి... - తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాలతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నాం... - సంక్షేమం,వ్యవసాయం,విద్య,వైద్యం,మౌలిక వసతుల రంగాల్లో గణనీయమైన పురోగతి...
- నారాయణపేట పోలీస్ పరేడ్ మైదానంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి...
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు... - కలెక్టరేట్,జడ్పీ దగ్గర కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వినీత్ జాతీయ పతాకం ఆవిష్కరణ...









**నారాయణపేట,(డీకే చాటింపు):**తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్–2047 విజన్‌తో ముందుకు సాగుతోందని రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమ అభివృద్ధి,మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు.శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ ప్రియాంక,ఎస్పీ వినీత్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,డీఆర్వో రాజేశ్వరి,శిక్షణ కలెక్టర్ ఫణి కుమార్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా నారాయణపేట, మక్తల్ గురుకుల,కస్తూర్బా పాఠశాలలకు చెందిన విద్యార్థినులు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేశారు. అనంతరం మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్, గ్రీన్ ఎనర్జీ,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇండస్ట్రియల్, టూరిజం పాలసీలను ప్రభుత్వం రూపొందించి అమలు చేస్తోందన్నారు.ఈ విజన్ భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు.జిల్లా ప్రగతిని నివేదిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు.వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు,సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన పలు శాఖల స్టాళ్లను సందర్శించారు.చివరగా పరేడ్ మైదానంలో పశు వైద్య సంవర్ధక,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా విద్యా శాఖ, మత్స్య శాఖ,ఆయుధ ప్రదర్శన,మిషన్ భగీరథ, గృహ నిర్మాణ సంస్థ,చేనేత జౌళి శాఖ,జిల్లా పరిశ్రమల శాఖ,ఉద్యాన,పట్టు పరిశ్రమల శాఖ,మైనార్టీ గురుకుల కళాశాల, వ్యవసా య శాఖల ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన స్టాళ్లను కలెక్టర్,ఎ స్పీతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి తిలకించాఠరు. అనంత రం ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన అధికారు లు,ఉద్యోగులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాల ప్రశంస పత్రాలను కలెక్టర్,ఎ స్పీతో కలిసి మంత్రి అందజేసి అభినందించారు.ఉత్తమ సేవ లు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింప జేశాయి.ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమా లు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. పాఠశాలల చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు.ఈ సందర్భంగా చిన్నా రులను ముఖ్య అతిథి వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, ఇతర ప్రజాప్రతినిధులు,జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణ పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, ఆర్డీవో రమేష్, జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,పుర ప్రముఖులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టరేట్లో..:** నారాయణపేట జిల్లా కలెక్టరేట్,జడ్పీ కార్యాలయం దగ్గర కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు.అలాగే ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వినీత్,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ లగిశెట్టి వెంకటస్వామి,ఎక్సైజ్ కార్యాలయం దగ్గర సిఐ బి. అనంతయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యాలు

## 80వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో సీఎం రేవంత్ గోల్కొండ కోటలో అంబరాన్నంటిన సంబరాలు







హైదరాబాద్ సచివాలయ ప్రతినిధి(డీకే చాటింపు): అభివృద్ధి, సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యా లని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రపం చంతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేందుకు అందరం పాటుప డదామని కోరారు. హైదరాబాద్ గోల్కొండ కోటలోని రాణిమహల్ లాన్స్‌లో శనివారం ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. “భారత స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులు, జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఘన నివాళి. పేదవాడికి ఆకలి నుంచి విముక్తి, రైతుకు అప్పుల నుంచి విముక్తి, మహిళకు ఆర్థిక స్వేచ్ఛ, యువతకు ఉపాధి, బలహీనవర్గాలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే స్వాతం త్ర్యానికి నిజమైన అర్థం. మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు చూపిన మార్గం, స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, విజ్ఞానం, సాంకేతిక రంగాలకు వేసిన పునాదుల స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా ప్రభుత్వ పాలన జరుగుతోంది. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యాలుగా సర్కారు ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గవర్నమెంట్ అమలుచేస్తున్న పథకాలను, కార్యక్రమాలను వివరించారు. అనంతరం.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ వర్గాల ప్రముఖులు భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## బొందుకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ

జగిత్యాల,ఆగష్టు 15 (డీకే చాటింపు): 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగాస్థానిక 9 తొమ్మిదవ వార్డులో. బొందుకూరి శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది అనంతరం తీపి పంపిణీ చేశారు వాడు ప్రముఖులను ఉదయ్ కుమార్ నందయ్య చిట్ల గంగాధర్ హనుమాన్ల నరేష్ ఆరె సూరయ్య లక్ష్మీ నరసయ్య అంజయ్య బాల్ రాజ్‌తొగిటి శ్రీనివాస్ కటకోజుల రాజమౌళి గౌరయ్య రాయ మల్లు బొందుకూరి అనంతలక్ష్మి చెట్ల జమున సన్మానించుకోవడం ఈ కార్యక్రమ ంలో తొమ్మిదవ వార్డ్ మరియు ప్రజలు మహిళలు పాల్గొన్నారు



# అమరదీపం వేదికగా చారిత్రాత్మక ఘట్టం

## ఉద్యమకారుల నడుమ పంద్రాగస్ట్ వేడుక - సీఎం రేవంత్ రెడ్డికి కమిటీ కృతజ్ఞతలు



**హైదరాబాద్ సచివాలయ ప్రతినిధి(డీకే చాటింపు):** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తీరాన ఉన్న తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం(అమరదీపం) ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ వేడుక అత్యంత వైభవంగా, చారిత్రాత్మక రీతిలో జరిగింది. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మరణలో, ఉద్యమకారుల సమక్షంలో ప్రభుత్వ లాంఛనాలతో మువ్వన్నెల జెండాను ఎగురవేయడం అరుదైన, భావోద్వేగ ఘట్టంగా నిలిచింది. ఈ విశిష్ట కార్యక్రమానికి కమిటీ చైర్మన్ డాక్టర్ కె.కేశవరావు (కేకే), ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, ఎస్.రాములు నాయక్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని కేకే ఆవిష్కరించారు. అమరుల సాక్షిగా ఉద్యమకారుల ఆత్మగౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కేకే, సభ్యులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతోపాటు తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరుల ఆశయాలను స్మరించుకోవడానికే అమరదీపం వేదికగా ఈ పతాకావిష్కరణను నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసి, అమరదీపం వేదికగా పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రోత్సహించిన సీఎం రేవంత్ రెడ్డికి కమిటీ నేతలు, ఉద్యమకారులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# దివంగత నేతలకు ఘన నివాళులు

## -ధన్వాడలో చిట్టెం ఘాట్లకు నివాళులు అర్పించిన ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, చిట్టెం కుటుంబ సభ్యులు తదితరులు





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపే ట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి,వారి తనయుడు చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి ఘాట్లకు శనివారం పలువురు నివాళులర్పించారు.చిట్టెం నర్సిరెడ్డి,చిట్టెం వెంకటేశ్వర రెడ్డిల వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ,మక్తల్ మాజీఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు చిట్టెం అభిజయ్ రెడ్డి,చిట్టెం కుటుంబసభ్యులు నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.అలాగే ధన్వాడ మెయిన్ రోడ్డుపై నర్సిరెడ్డి విగ్రహానికి ఎంపీ డీకే అరుణ పూజలు నిర్వహించి పూల దండ వేసి నివాళులర్పించారు.చిట్టెం ఘాట్ల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి పలువురు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు.వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు,నేతలు, ప్రజాప్రతినిధులు,చిట్టెం శ్రేయోభిలాషులు తదితరులు నివాళులర్పించారు.అలాగే నారాయణపేటలో నర్సిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి విగ్రహాలకు కుంభం శివకుమార్ రెడ్డి, చిట్టెం అభిజయ్ రెడ్డి తదితరులు పూజలు నిర్వహించి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆ నేతల సేవలను పలువురు కొనియాడారు.మరికొందరు నాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా పలువురు నెమరు వేసుకొని కంటతడి పెట్టారు.

# జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జనగామ ఆగస్టు 15 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జనగామ జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఈ వేడుకలకు ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం ఆయన జిల్లా ప్రగతి పై ప్రసగించారు.అలాగే ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షలొం,డీసీపీ రాజమహేంద్ర నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు,స్వాతంత్ర సమరయోధులు,ప్రజలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం, ఆగస్టు,16, 2026

# అన్ని వివక్షలనూ తొలగించేలా వుండాలి

ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు.జి.సి) జనవరి 13న 'ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక నియమావళి–2026? (హెచ్.ఇ.ఐ.ఎస్) మార్గదర్శకాలు విడుదల చేసింది. దీని ప్రధాన ఉద్దేశం మతం, జాతి, లింగం, జన్మస్థలం, వైకల్యం ఆధారంగా వివక్ష లేకుండా చూడటం. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక బలహీన వర్గాల పట్ల వివక్షను, కుల ఆధారిత వివక్షను నిలువరించడం దీని లక్ష్యం. వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం జరిగిన పోరాటాలవల్ల ఈ మార్గదర్శకాలు వెలువడ్డాయి. అంతేగాని, ఇవేవీ బహుమతిగా వచ్చి పడినవి కాదు. ఈ మార్గదర్శకాలు పెద్ద చర్చకే దారితీశాయి. ఉన్నత వర్గాలవారు తీవ్రంగా నష్టపోతారని కొందరు?' ఇప్పటికే 2012 మార్గదర్శకాల ద్వారా ఎస్‌సి, ఎస్‌టి సెల్స్ ఉన్నాయి. మరి ఈ నూతన నిబంధనలు ఎందుకని?' మరికొందరు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ సిటీ మేజిస్ట్రేట్ అధికారి అలంకార్ అగ్నిహోత్రి ఏకంగా తన పదవికే రాజీనామా చేశారు. పలు సవరణలు చేయాలని కొందరు కోరుతున్నారు. అసలు ఈ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి? నిజంగా వీటి ద్వారా విద్యాసంస్థల్లో వివక్షను పోగొట్టగలమా? వీటి అమలు ఎలా ఉండబోతోంది? మరోవైపు సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం దాఖలైంది. వాదనలు విన్న కోర్టు స్టే విధించింది. దీనితో నూతన మార్గదర్శకాలలో ఎటువంటి మార్పులు జరుగుతాయనేది పెద్ద ప్రశ్నగానే మారింది. దేశంలో వివక్ష ఈ నాటిది కాదు. కులం పేరుతో, జాతి పేరుతో, లింగం పేరుతో వందల ఏళ్ళుగా వివక్ష కొనసాగుతున్నది. వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే నమ్మగలమా? కానీ ఇది అక్షర సత్యం. పుట్టుకనే ఒక "ఘోర ప్రమాదం"గా అభివర్ణించి వారిని ఆత్మహత్య చేసుకునే విధంగా పురికొల్పుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో రోహిత్ వేములపై ఇటువంటి దారుణమే జరిగింది. ముంబై లోని బివైఎల్ నాయర్ హాస్పిటల్‌లో పి.జి వైద్య విద్యార్థిని పాయల్ తాడ్వి గిరిజన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవడంతో తోటి డాక్టర్ల వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. దర్శన్ సోలంకి కూడా బలవన్మరణానికి పాల్పడ్డారు. సోలంకి 2023 ఐఐటి బాంబేలో మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థి. తన కులం తెలిసిన తర్వాత తోటి విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని, వివక్ష ఎదురవుతోందని కుటుంబ సభ్యులతో వాపోయిన కొద్దిరోజులకే ఆత్మహత్య చేసుకున్నారనే అంశాలకు కోర్టు విస్తుపోయింది. నూతన ఆలోచనలకు కేంద్రాలుగా ఉండాల్సిన విద్యాసంస్థలు కుల వివక్ష కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చేదు నిజం. ఇలాంటి కేసులపై కోర్టులు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా యుజిసి మార్గదర్శకాలు తయారు చేసింది. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2014 నుండి 2021 మధ్య కాలంలో ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యాసంస్థల్లో 122 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, వారిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి సామాజిక వర్గాలకు చెందినవారే ఉన్నారు. యుజిసి గణాంకాల ప్రకారం ఈ దశాబ్ద కాలంలో కుల వివక్ష ఫిర్యాదులు 118 శాతం పెరిగాయి. విద్యార్థుల నమోదులో 14 శాతం ఎస్‌సి వర్గాల విద్యార్థులు ఉంటే, అధ్యాపక వృత్తి వచ్చేసరికి కేవలం 6 శాతానికి పడిపోతోందని అఖిల భారత ఉన్నత విద్యా సర్వే–2025 (ఎ.ఐ.ఎస్.హెచ్.ఇ) గణాంకాలు చెబుతున్నాయి. 2012 మార్గదర్శకాల ప్రకారం ఇప్పటికే అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్‌సి, ఎస్‌టి సెల్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలు, గ్రీవెన్స్ పోర్టళ్లు ఉన్నాయి. అయినప్పటికీ ఇన్ని వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వాటి అమలు అసంబద్ధంగా ఉండమే ఇందుకు ప్రధాన కారణం. యూనివర్సిటీలు, కాలేజీల్లో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అండగా ఉండటమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని ఇప్పటికే యుజిసి స్పష్టం చేసింది. అయితే దీని ప్రకారం దేశంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో 'ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్' (ఇ.ఒ.సి) ఏర్పాటు చేయడం తప్పనిసరి. వివక్షపై ఫిర్యాదులకు 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. విచారణ గడువు లోపల ముగించాలి. దోషులుగా తేలితే శిక్షలు కఠినంగా అమలు చేయాలి. అవసరమైతే సంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి. లేదా నిధులను ఆపేయాలి. దీనిలో ముఖ్యమైనది ఈ సెంటర్లలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మహిళలు, వికలాంగులకు ప్రాతినిధ్యం ఉంటుంది. 2012 నాటి నిబంధనల మాదిరిగా కాకుండా?నూతన నిబంధనలను ప్రజాస్వామ్యబద్ధంగా అమలు చేయాలి. ఐఐటి, ఐఐఎం, ఎయిమ్స్ లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో అమలు జరిగేలా అవసరమైన మార్పులు చేయాలి. ఈక్విటీ ఆపర్చునిటీ సెల్స్ విభాగాలు వర్శిటీల వైస్ ఛాన్సలర్ల అధీనంలో కాకుండా?నిష్పాక్షిక ప్రతినిధులతో ఉండాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయ పరిపాలనతో సంబంధం లేని ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి ప్రతినిధులు మెజారిటీగా ఉండే ఒక స్వతంత్ర చట్టబద్ధమైన కమిటీ ఉండాలి. విద్యార్థి ప్రతినిధులను 'మెరిట్' ఆధారంగా నామినేట్ చేయకుండా ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలి. దోషుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

## పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థ ఆధ్వర్యంలో

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, ఆగష్టు 15 (డీకే చాటింపు) పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ మరియు స్మారక సంస్థ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీదేవి , జెండా వందనం చేశారు సంస్థ చైర్‌పర్సన్ శ్యామల్ రావు , జనరల్ సెక్రెటరీ బంగారు ప్రశాంత్ ట్రస్ట్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఆత్మీయ అతిథులుగా మేడి సత్యనారాయణ మరియు పానుగంటి లక్ష్మణ్ మాన్యం శ్రీకాంత్ ఫణి పాల్గొన్నారు.కార్యక్రమంలో జెండా వందనం, దేశభక్తి గీతాలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఎస్ ఈఎస్ స్కూల్ విద్యార్థులు ఆలపించారు అనంతరం పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేశారు.పెద్దలు, చిన్నారులు, సంస్థ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా విజయవంతం చేశారు.



## డాక్టర్స్ కాలని లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మహేశ్వరం, ఆగష్టు 15 (డీకే చాటింపు) 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాడాక్టర్స్ కాలని లో పతకా కార్యక్రమం లో సలహా దారులు డాక్టర్ రాములు, వక్కలంక శ్రీనివాస్ రావు, జిగిని రామమూర్తి, వన్నాడీ శ్రీనివాస్ లు పాల్గొన్నారుఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ ఐక్యత, దేశభక్తి, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు.

## కాసోజు శ్రీకాంత చారి 41 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం

ఎల్బీనగర్, ఆగష్టు 15 (డీకే చాటింపు) అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఈరోజు ఎల్బీనగర్ చౌరస్తాలో ఈ తెలంగాణ రావడానికి ముఖ్య పాత్ర పోషించిన అలాగే తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఈ తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న కాసోజు శ్రీకాంత చారి 41 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జబర్దస్త్ పనికుమార్ అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగా చారి, రాష్ట్ర కోశాధికారి ఆవంచ మురళి చారి, ఏడి కన్వీనర్ పోకూరి లక్ష్మణా చారి, ఈసీ మెంబర్ లోకనాదం, మహిళా కార్యదర్శి బోనాల ఇందిరా మహిళా అధికార ప్రతినిధి కస్తోజు శ్రావణి, రవీందర్, గోపాల్ పాల్గొన్నారు



## ఘనంగా ఘనతంత్ర దినోత్సవ సంబరాలు



నిజామాబాదు విలేకరి ఆగష్టు15 (డి కేచాటింపు )నిజామాబాదు నగరంలోని 40 డివిజన్ లో గల పట్టణ ప్రాథమిక కేంద్రంలో తీవర్ణ పథకాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్ చంద్ర జండా ఎగుర వేశారు అదేవిదంగా 36 డివిజన్ పరిధిలో కార్పొరేటర్ రేవతి పరమేశ్వర్ నాందేవ్ వాడలోని వివిధ సంఘాలలో తీవర్ణ పథకాన్ని ఎగురా వేశారు

## రాక్ టౌన్ కాలనీలో ఘనంగా

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, ఆగష్టు 15 (డీకే చాటింపు)
ఎల్బీనగర్ ఉన్న రాక్ టౌన్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాక్ టౌన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**మహిళలకు ప్రాధాన్యత :**

ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాలనీ మహిళలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించగా, సులోచన , వసంత ,పావని, విజయలక్ష్మి , సుకన్య , మంగ , నిర్మల, విద్య, విజయ , సువర్ణ తదితర మహిళలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు, కాలనీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, పరిసర కాలనీల మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**స్వాతంత్ర సమరయోధుల స్మరణ**

ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి మాట్లాడుతూ, 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పునాదులపై మనకు లభించిన స్వాతంత్ర్య ఫలాలను మనం అనుభవిస్తున్నా మని, వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. అలాగే కాలనీ అభివృద్ధి కోసం కూడా అందరూ ఐకమత్యంతో, కలిసిమెలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**వందేమాతరంకు ప్రాముఖ్యత**

అలాగే బంకించంద్ర చటోపాధ్యాయ గారు రచించిన వందేమాతరం గేయానికి



150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం మరియు రక్షణ శాఖ సూచనల మేరకు ఈ ఏడాది జాతీయ పతాకావి ష్కరణకు ముందు వందేమాతరం గేయాన్ని ఆలపించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి జనగణమన ఆలపించారు.కార్యక్రమం అనంతరం వేడుకల్లో పాల్గొన్న కాలనీ సభ్యులు, మహిళలు, చిన్నారులు అసోసియేషన్ సభ్యులు మరియు పరిసర కాలనీల మిత్రులకు రాక్ టౌన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గతో కలిసిజెండావిష్కరణ చేసిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి.




ఎల్బీనగర్, ఆగష్టు 15 (డీకే చాటింపు) స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గతో కలిసి ఫణిగిరి కాలనీలో, అలాగే ఆదర్శ ఫౌండేషన్ అనాథ పిల్లల సమక్షంలో మరియు న్యూ ఇందిరా నగర్ కాలనీలల్లో జెండావిష్కరణ చేసిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి అనంతరం ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో శ్రవణ్, నరేష్, టింకు,గణేష్, నాగరాజు, హరీష్, ప్రదీప్, ఫాతిమా,ఉపేందర్, రాజు, కృష్ణ, శివ తదితరులు పాల్గొనడం జరిగింది..

## క్యాతన్ పల్లి ప్రెస్ క్లబ్ భవనంలో

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

### - జాతీయ జెండాను ఆవిష్కరించిన క్యాతన పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలవల శంకర్





క్యాతన్ పల్లి(డీకే చాటింపు) ఆగస్టు 15:క్యాతనపల్లి రాజీవ్ చౌక్‌లోని నూతన ప్రెస్ క్లబ్ భవనంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కలవల శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కలవల శంకర్ మాట్లాడుతూ..., మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితమని కొనియాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో "ప్రజలకు–ప్రభుత్వానికి వారధిగా" విలేకరులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. సమాజ హితం కోసం విలేకరులు ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిల్ల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మెరుగు నారాయణ, ముఖ్య సలహాదారు కనుకుంట్ల సుభాష్, ఉపాధ్యక్షులు రామిడి సాయి సృజన్, జాయింట్ సెక్రెటరీ పోల్ దాసరి శ్రీనువాస్ క్లబ్ సభ్యులు సుదర్శన్, రవీందర్, ప్రవీణ్ కుమార్, కరెడ్ల రఘు తదితరులు పాల్గొన్నారు

## సచివాలయంలో ఘనంగా జెండా వందనం



హైదరాబాద్ సచివాలయ ప్రతినిధి(డీకే చాటింపు): హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జాతీయ జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, సచివాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# అమరవీరుల స్తూపం దగ్గర జండా పండగ

నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు15(డీ కే చాటింపు):తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జండా పండగ వాతావరణం తలపిస్తోందని కార్పొరేటర్ స్రవంతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని వినాయక్నగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరంగ జండా ను కార్పొరేటర్ స్రవంతి రెడ్డి ఎగురవేశారు.పి ఎం పి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమంలో ఆయుష్ నుండి పురుషోత్తం, డాక్టర్ ప్రవీణ్ కుమార్ గుప్తా,రాజేందర్, వినోద్ కుమార్ జీ,తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద జాతీయ జండా పండగ వాతావరణం తలపిస్తోందని కార్పొరేటర్ స్రవంతి రెడ్డి అన్నారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరంగ జండా ను కార్పొరేటర్ స్రవంతి రెడ్డి ఎగురవేశారు.ఇట్టి కార్యక్రమంలో ఆయుష్ నుండి పురుషోత్తం, డాక్టర్ ప్రవీణ్ గుప్తా,రాజేందర్, వినోద్ కుమార్



జీ,తదితరులు పాల్గొన్నారు. పి ఎం పి అసోసియేషన్ ప్రైవేట్ ఫస్ట్ ఎయిడ్ ఆధ్వర్యంలో నర్సగౌడ్, ప్రవీణకుమార్ గుప్తా సంఘం సభ్యులు జాతీయ జండా ఎగుర వేశారు.

# ఉత్తమ సేవా పురస్కారాలు.. ఆనందంలో ఉద్యోగులు..!

- నారాయణపేట జిల్లాలో 234 మంది ఉద్యోగులకు పురస్కారాలు... - ఉత్తమ సేవా పురస్కారాలు పొందిన వారిలో నారాయణపేట డీఎస్పీ ఎన్. లింగయ్య,నారాయణపేట టౌన్ ఎస్సై ఏ.వెంకటేశ్వర్లు తదితరులు... - 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పలు శాఖల ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు...! - పులికించి పోయిన ఉద్యోగులు... - మంత్రి వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ ప్రియాంక,ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్న ఉత్తమ ఉద్యోగులు... - నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో పండగ వాతావరణం...







నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన 234 మంది అధికారులు, ఉద్యోగులు,సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాల ప్రశంస పత్రాలను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్,ఎస్పీ తో కలిసి అందజేసి అభినందించారు. 80వ,స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు శనివారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవా పురస్కారాల ప్రశంస పత్రాలను అందజేశారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు లభించడంతో వారి ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు.మంత్రి వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ ప్రియాంక,ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్న ఉత్తమ ఉద్యోగులు..పోలీస్ పరేడ్ మైదానంలో పండగ వాతావరణం నెలకొంది. నారాయణపేట డిఎస్పీ లింగయ్య,నారాయణపేట టౌన్ ఎస్సై ఏ.వెంకటేశ్వర్లు, ఎస్పీ కార్యాలయం పిఆర్ఓ వెంకట్ రాములు పోలీస్ శాఖలో పలు స్టేషన్లకు చెందిన అధికారులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అలాగే హౌసింగ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కాకర్ల భీమయ్య ముదిరాజ్ ఉత్తమ పురస్కారాన్ని పొందారు. ట్రాన్స్కో విభాగంలో దేవన్న, రవాణా శాఖలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి తేజ రెడ్డి అందుకున్నారు.ఇక పోలీస్ శాఖ విషయానికి వస్తే... జిల్లా పోలీసులకు సేవాపతకాలు, ప్రశంసా పత్రాలను పొందిన వారిని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అభినందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులు,సిబ్బందికి సేవా పతకాలు ప్రకటించగా, నారాయణపేట జిల్లాకు చెందిన14 మంది పోలీసులకు పతకాలు లభించాయి.వీరిలో ఒకరికి ఉత్తమ సేవా పతకం,13 మందికి సేవా పతకాలు వరించాయి.ఉత్తమ సేవా పతకం హెడ్ కానిస్టేబుల్ నర్సిరెడ్డి,సేవా పతకాలను పొందిన వారు..సీఐ సైదులు కోస్గి,ఏ.సురేందర్ బాబు ఏఎస్ఐ,కృష్ణ పోలీస్ స్టేషన్ ఎం.సాయిబాబా ఏఎస్ఐ, ఉట్కూర్ పోలీస్ స్టేషన్, ఎం.ఏ.సమ్మద్ ధన్వాడ పోలీస్ స్టేషన్ రిటైర్, ముస్తాక్ అలీ,ఎం.డి.గఫర్ ఏఎస్ఐ,బాధ్య నాయక్ ఏఆర్ఎస్ఐ,కే.బాలరాజు హెడ్ కానిస్టేబుల్ ట్రాఫిక్, వాసు రామ్ ఏఎస్ఐ, మురళీధర్ హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్,లయక్ అహ్మద్ హెడ్ కానిస్టేబుల్,సాయిలుహెడ్ కానిస్టేబుల్ ఉన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలుఅందించిన 63 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో



నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక,జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ చేతుల మీదుగా వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సేవా పతకాలు, ప్రశంసా పత్రాలు పొందిన పోలీసు అధికారులు,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో విధులు నిర్వర్తిస్తూ భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు.

# అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులతో మరింత పారదర్శకత,జవాబుదారీతనం ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడి





నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 15(డీ కే చాటింపు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిజామాబాద్ లో శనివారం పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగింది. నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి, జయ జయహే తెలంగాణ గేయాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక స్థోమత కలిగిన వారి తరహాలోనే నిరుపేద కుటుంబాలు కూడా మూడు పూటల అన్నం తినాలనే ఉదాత్తమైన ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. ఇదివరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గత ప్రభుత్వం అందించిన దొడ్డు బియ్యం తినడానికి ఉపయోగపడక 70 శాతం అమ్ముకునే వారని, సబ్సిడీ బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలిపోయేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో పేదలకు ఆహార భద్రత భరోసా ఏర్పడిందని అన్నారు. డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం తీసుకువచ్చిందని తెలిపారు. పేదల కోసం ఉద్దేశించిన రేషన్ సన్న బియ్యం ఒక్క గింజ కూడా పక్కదారి పట్టకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. స్మార్ట్ కార్డుల వల్ల లబ్ధిదారులకు రేషన్ పొందడంలో మరింత సౌలభ్యం కలుగుతుందని, ఎక్కడి నుంచి అయినా ఈ కార్డు ద్వారా రేషన్ సరుకులు పొందే వెసులుబాటు లభించిందని అన్నారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. సంక్షేమంతో పాటు మౌలిక వసతులు, వ్యవసాయం, విద్య, ఉపాధి, ప్రజా సేవల రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం నిరంతర కృషిని కొనసాగిస్తోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లాలో 4.77 లక్షల కుటుంబాలకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.

ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా ప్రతి కుటుంబానికి పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా ఈ కార్డులను పంపిణీ చేసేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ తొమ్మిది రకాల భద్రతా ప్రమాణాలను జోడిస్తూ డిజిటల్ రూపంలో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల నకిలీ, బినామీలు, రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని, అర్హులైన వారికి నేరుగా ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతుల సంక్షేమానికి రైతు భరోసా, మహిళలకు అండగా కళ్యాణ లక్ష్మి, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డుల జారీపై తగిన దృష్టి పెట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టిందని గుర్తు చేశారు. డిజిటల్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలనలో మరో కీలక ముందడుగు వేసిందన్నారు. సాంకేతికత ఆధారిత పాలన ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సరళంగా, పారదర్శకంగా ప్రజలకు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, 2047 నాటికి రైజింగ్ తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డిలు మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన కుటుంబాలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం దక్కేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా అక్రమాలకు తావులేకుండా జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. గత సీజన్ లో ధాన్యం విక్రయాలకు రైతులు ఒకింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, రేషన్ డీలర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నార

# విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు15 (డీ కే చాటింపు): పి ఎం శ్రీ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బాన్సువాడ నియోజకవర్గం లోనీ కోటగిరిలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు. ఘనంగా జరిగాయి.పాఠశాలలో మండల విద్యా అధికారి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు జండా ఎగుర వేశారు.2025-2026 సంవత్సరంలో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన ఎస్ ఎస్ సి తెలుగు, ఉర్దూ మీడియం విద్యార్థులకు టీ ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు, మెడల్స్,మెమెంటీలతో సత్కరించారూ తెలుగు మీడియంలో ప్రథమ హలావత్ సుశీల, ద్వితీయ పెంట మధులత,ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ ఎడ్డెడి అభినాష్, ద్వితీయ కేతావత్ కృష్ణవేణి.

ఉర్దూ మీడియం లో ప్రథమ నబిలా ఫాతిమా, ద్వితీయ సీమ ఫాతిమా వీరికి నగదు పురస్కారం తోపాటు ,సర్టిఫికెట్, మెమెంటో ,శాలువాతో వేదికపై వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానం చేశారు. కిడ్స్ ప్రెసిడెంట్ తాటి వీరేశం. ప్రముఖ వ్యాపార వేత్త పోలా విఠల్ గుప్తా, రిటైర్డ్ హెడ్ మాస్టర్ ప్రభాకర్ ,మాజీ ఏం పి టి సి గంగాధర్ గౌడ్, రాజేశ్వర పటేల్, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు బార్లా సత్యనారాయణ,బార్లా రవి,ఎముల గంగారాం, కూచి సుభాష్ ,తోట శ్రీధర్, టీ ఎం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లత,పద్మారాణి, సాధన, అశోక్ కుమార్, సత్యం, చేతుల మీదుగావిద్యార్థులకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా వేదికమీద విద్యార్థులకు తెలుగు టీచర్ అర్షద్, ఇంగ్లీష్ టీచర్ సంధ్య, ఎం ఈ ఓ శ్రీనివాసరావు గణేష్ టీచర్ గ్రామ ప్రముకులు పలువూరు నగదు పురస్కారాలు ప్రకటించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ కమాన్ దగ్గర జెండా ఆవిష్కరించిన అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం

ఎల్బీనగర్, ఆగష్టు 15 (డీకే చాటంపు): ది అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఆధ్వర్యంలో బి.యన్.రెడ్డి డివిజన్ లో గల సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ కమాన్ దగ్గర జెండా ఆవిష్కరించడం జరిగినది 80 వ స్వాతంత్ర దినోత్సవం లో పాల్గొన్న అఖిలభారత విశ్వకర్మ మహాసభ మహిళా అధికార ప్రతినిధి కస్తోజు శ్రావణి యూత్ అధ్యక్షులు కే అభిషేక్ కే లోకనాథం కాలనీ సభ్యులు మహిళలు పాల్గొని స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగినది ఈ సమావేశంలో జగన్నాథ మాట్లాడుతూ కామారెడ్డి డిప్లనేషన్లో రాహుల్ గాంధీ బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని ఇప్పటికీ యువ నందున మరి ఇప్పటికైనా బీసీలమందరము ఐక్యమత్యంతో ఉండి ఏ పార్టీలోనైనా బీసీ అభ్యర్థికి మనము ఓటు వేసి బీసీలను గెలిపించుకోవాలని కోరడం జరిగినది అలాగే మరి విశ్వకర్మలకు అన్ని కుల సంఘాలకు కార్పొరేషన్లు ఇచ్చి మా విశ్వకర్మలకు కార్పొరేషన్ ఇవ్వాలని ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కోరడం జరిగినది అలాగే గౌడ్స్ కు నేతన్నలకు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ ఇచ్చినట్లు మా విశ్వకర్మలకు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛనివ్వాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కమిటీ నుండి కోరడం జరిగినది.





## యుద్ధ వీరులకు సీఎం నివాళులు

హైదరాబాద్ సచివాలయ ప్రతినిధి(డీకే చాటింపు):మనదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శనివారం సికి ంద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్లో సైనిక స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి యుద్ధ వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడి సందర్శకుల పుస్తకంలో సందేశం రాసి సంతకం చేశారు. అంతకుముం దుజూబ్లీహిల్స్ లోని తన నివాసంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిం చిన తర్వాత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి, జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు.

## పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు




నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు15 (డీ కే చాటింపు): నిజామాబాద్ నగరం లోనీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి. వివిధ శాఖల శకటాలుఅందంగా, వినూత్నంగా అలంకరించారు. ప్రభుత్వ సలహాదారు బోధన్ శాసన సభ్యుడు పి. సుదర్శన్ రెడ్డి జండా ఎగుర వేశారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎమ్మెల్యే లు,కలెక్టర్ భవేష్ మిశ్రా,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,అధికారులు, స్వతంత్ర సమర యోధులు,జిల్లాలోని వివిధ పార్టీల నాయకులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

### జాతీయ జెండాకు వందనం - డాక్టర్ టి సురేందర్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు



ఎల్బీనగర్, ఆగస్టు15, డీకే చాటింపు: 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేస్తూ ఆరోగ్య భారత్ కోసం మొక్కలు నాటిన సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ మిత్ర, ఇండియన్ ఐకాన్, మదర్ ఇండియా అవార్డ్స్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ జల, పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల సంరక్షణ పర్యావరణ పరిరక్షణ సహజ వనరుల సంరక్షణ కోసం కృషి చేస్తేనే భావితరాలకు మేలు జరుగుతుందని తెలియజేశారు. ఆరోగ్య భారత్ కాంక్షతో మొక్కలు నాటడం జరిగిందని తెలియజేశారు.

## ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో పలు చోట్ల జాతీయజండా ఆవిష్కరిశీచిన

### టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు. సామిడి గోపాల్ రెడ్డి



మహేశ్వరం, ఆగష్టు 15 (డీకే చాటింపు) 15ఆగష్టు స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నందిహిల్స్ చౌ రస్తా (బస్టాప్ )లో తెలంగాణ రాష్ట్ర నాయకులు మట్ట సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో జాతీయ జండాను ఆవిష్కరశీ పజేసినాసామిడి గోపాల్ రెడ్డి ఈకార్యక్రమంలో , మహిళా అధ్యక్షులు కాట్నే పద్మ, రాష్ట్ర మహిళా నాయకురాలు ఎర్రవల్లి అరుణ నందిహిల్స్ మాజీ అధ్యక్షులు దుర్గయ్య, కోటేశ్వర్ రెడ్డి, చిన్న రెడ్డి జెగదీశ్ కాంగ్రెస్ నేతలు కోప్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్, తెలంగాణ రాష్ట్ర యూత్ సెక్రటరీ చరణ్ సామిడి గంది కోట అంజయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరవత్ స్వామినాయక్., ంఎ ఎవశ్రీశ్రీ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్ ఆలమూరు శ్రీనివాస్, తిరుమల్ రెడ్డి ఆలేటి గిరిబాబు, లక్ష్మా చారి, టిట్ల కృష్ణ, గడివేముల కృష్ణ, గుడేటి నర్సింహా సార్ల రవి, దేరింగుల వంశీ, చిన్న కేతావత్, మూడవత్ లోకేష్, అంకిత్ మహేష్ వరుణ్ చెర్రీ పన్నాల సురేష్ వీరన్న జెగన్ మరియు పెద్ద ఎత్తున నాయకుల పాల్గొన్నారు.

# స్వతంత్ర సమర యోధుల త్యాగాలే స్వతంత్ర ఫలాలు




నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు15 (డీ కే చాటింపు): శాంతి, అహింస, సాయుధ విప్లవ పోరాట ఉద్యమాలతో ఎందరో మహనీయులు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడడం జరిగిందని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సవితారాణి తెలిపారు.. స్వాతంత్ర్యం కోసం వందల ఏళ్ల పాటు బానిస సంకెళ్ళ విముక్తి కోసం స్వాతంత్రం నా జన్మ హక్కు అనే నినాదంతో తమ ప్రాణాలను సైతం అర్పించడం వల్ల స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు.. అలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడిచి దేశ సమైక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు..

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు.. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.. అనంతరం దేశభక్తి గీతాలతో పలు సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించారు.. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశ్రాంత ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి విజయానందరావు, వైద్యులు డాక్టర్ సవితా రాణి మాట్లాడుతూ 150 సంవత్సరాలకు పైగా బానిస సంకెళ్ల మధ్య దేశ ప్రజలు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు.. అలాంటి సమయంలో శాంతి, అహింస, సాయుధ, విప్లవోద్యమాలతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేసి పోరాటాలు చేయడం జరిగిందన్నారు అలాగే అల్లూరి సీతారామరాజు తుపాకీ కి ఎదురెల్లి మరి పోరాటం చేసి వందేమాతరం అంటూ ప్రాణాలర్పించిన గొప్ప వీరులని కొనియాడారు.. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని నేటి బాలలు, యువత , పెద్దలు ప్రతి ఒక్కరు బాధ్యతగా దేశ సమైక్యత, ప్రపంచ నలుమూలల చాటే విధంగా దేశ గొప్పతనాన్ని తెలియజేసే దిశగా కృషి చేయాలన్నారు.. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మానసిక దివ్యాంగ విద్యార్థులకు మరియు అంధ విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు.. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను శాలువలు జ్ఞాపి కాలతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కోశాధికారి తాటి సుధాకర్, జాయింట్ సెక్రెటరీ షేర్ల దయానంద్ , వర్గ సభ్యులు రమణారెడ్డి, లోకల్ కమిటీ చైర్మన్ బాబా గౌడ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ప్రసాద్ , దాత వేదవతి కులకర్ణి మరియు స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో సర్వేల గుబులు రెండేళ్లకు ముందేనా




హైదరాబాద్, : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, ప్రధాన పార్టీలయిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లు ఇప్పటి నుంచే ప్రైవేట్ సంస్థల ద్వారా సర్వేలు నిర్వహిస్తుండటంతో అధికార, ప్రతిపక్ష శిబిరాల్లో టెన్షన్ నెలకొంది. మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై వస్తున్న రహస్య సర్వే నివేదికలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. దీంతో అధికార పార్టీలో కలవరం రేగుతుంది. అదే సమయంలో ఈ సర్వేల్లో నిజమెంత? అబద్ధమెంత? అన్నది మాత్రం తెలియడం లేదు. తెలంగాణలో ఎన్నికలు జరగడానికి ఇంకా రెండేళు సమయం ఉంది. జమిలీ ఎన్నికలు జరిగితే మూడేళ్ల తర్వాత కాని తెలంగాణలో ఎన్నికలు జరగవు... కానీ ముందే అనేక ప్రయివేటు సంస్థలు సర్వేలు నిర్వహిస్తు రాజకీయ పార్టీల్లో గుబులు రేపుతున్నాయి. అయితే ఇవి పెయిడ్ సర్వేలని తమకు అనుకూలంగా రాని పార్టీలు కొట్టిపారేస్తున్నా... ఎక్కడో ఏదో అనుమానం. ప్రజల్లో నిజంగా అసంతృప్తి ఉందా? అని అధికార పార్టీ, ప్రజల్లో తమ పార్టీకి అనుకూలత లేదా? అని విపక్ష పార్టీలు ఆందోళనలో పడ్డాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హామీల అమలు తీరుపై ప్రజల నుంచి వస్తున్న స్పందనను అంచనా వేయడానికి పార్టీలు సర్వేలు చేపట్టాయి. నియోజకవర్గాల్లో నిధుల కొరత, ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న కొంతమంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరు ఆశించదగ్గ రీతిలో లేదని సర్వేల్లో వస్తున్న టాక్ గుబులు పుట్టిస్తోంది.. భవిష్యత్తులో టికెట్ల కేటాయింపునకు ఈ సర్వేలనే ప్రామాణికంగా తీసుకుంటారనే ప్రచారం నాయకుల్లో ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ పార్టీల వ్యూహాలుఅధికార కాంగ్రెస్ పార్టీ తరఫున అంతర్గత సర్వేల ద్వారా ప్రజాభిప్రాయాన్ని బేరీజు వేస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ , బీజేపీ కూడా గ్రౌండ్ రియాలిటీపై దృష్టి పెట్టాయి. ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ సమీకరణాలు, ప్రజా స్పందన ఆధారంగా పార్టీల వ్యూహాలను మారుస్తున్నాయి. తమకు సానుకూలత, అననుకూలత ఏ నియోజకవర్గాల్లో అంచనా వేసుకుని వాటిని దిద్దుకునే ప్రయత్నంలో ఉన్నాయి. మొత్తం మీద రెండేళ్ల ముందే సర్వేలు తెలంగాణ రాజకీయ పార్టీల్లో కాక రేపుతున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

# ఆమ్రపాలి- స్మితా సబర్వాల్ పోస్టింగ్ కోసం తిప్పలు..!?



హైదరాబాద్, : కాటా ఆమ్రపాలి.. స్మితా సబర్వాల్.. మహిళా ఐఏఎస్ అధికారులు. వీరిద్దరిలో దూకుడు ఎక్కువ. డైనమిక్ గా పనిచేసే తీరు ఎక్కువ. పైగా వీరిని సూపర్ స్టార్ ఐఏఎస్ అధికారులు అని పిలిచేవారు. వార్తల్లో కూడా ఎక్కువగా కనిపించేవారు. అందానికి అందం.. పని తీరుకు పని తీరు.. ఫలితంగా వీరిద్దరూ మీడియాలో నిత్యం కనిపించేవారు. ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయాలలో పనిచేసే తమ సమర్థతను నిరూపించుకున్నారు. మీడియా వీరిద్దరి గురించి ఎక్కువగా వార్తలు రాస్తూ ఉండేది. సోషల్ మీడియాలో ఈ ఇద్దరు అధికారులు ఎక్కువగా యాక్టివ్ గా ఉండేవారు. విపరీతమైన ఫ్యాన్ బేస్ ఉన్న ఈ అధికారులకు పోస్టింగ్ ఎందుకు లభించలేదు.. గ్రాఫ్ ఎందుకు తగ్గిపోయింది.. రాజకీయ సమీకరణాలు.. ఇతర అంశాలు వీరికి ఇబ్బందికరంగా మారాయా..ఆమ్రపాలి తనకు పోస్టింగ్ కేటాయించే విషయంలో న్యాయపోరాటం చేసింది. అందులో గెలిచింది. ఈమెకు డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ కేటాయింపులలో ఏపీ క్యాడర్ లభించింది. ఈమెకు మొదటి నుంచి కూడా తెలంగాణ రాష్ట్రంలో పనిచేయాలనేది బలమైన ఆకాంక్ష. అనేక రకాలుగా పోరాటాలు చేసినప్పటికీ ఈమె ఏపీ క్యాడర్లో పనిచేయాల్సి వచ్చింది. సరైన ప్రాధాన్యం లభించకపోవడంతో వరుసగా సెలవులు తీసుకున్నారు. ఆ తర్వాత ఎటువంటి బాధ్యతలు లేని నార్మల్ ట్రాన్స్ఫర్ ను ఎదుర్కొన్నారు. ఈయనకు సమర్థత ఉంది. కాకపోతే సమీకరణాలవల్ల పోస్టింగ్ కు దూరంగా ఉండాల్సి వస్తోంది. గతంలోని వరంగల్ కలెక్టర్ గా.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా పని చేశారు. ఆ అనుభవాన్ని కూడా ప్రభుత్వం వినియోగించుకోలేదు. ఈమె క్రేజీ అధికారిగా పేరు తెచ్చుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎక్కువకాలం తెలంగాణ రాష్ట్రంలో పనిచేశారు. ఇక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక అధికారిగా వ్యవహరించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులలో ముఖ్యపాత్ర పోషించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈమెకు విపరీతమైన ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. ఒక దశలో ఈమె నెక్స్ట్ టు సీఎం అన్నట్టుగా వ్యవహరించారు. ప్రభుత్వం మారిన తర్వాత స్మితకు ప్రాధాన్యం తగ్గిపోయింది. పైగా అస్మిత సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పరోక్ష విధానంలో విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఈమె వ్యవహార శైలిపై కూడా ప్రభుత్వ పెద్దలకు ఆగ్రహం ఉండడంతో ప్రాధాన్యం లేని విభాగాలు కేటాయించారు. దీంతో ఆమె ఆ బాధ్యతలు స్వీకరించడం కంటే.. ఖాళీగా ఉండడానికి ఇష్టాన్ని చూపించారు. ప్రభుత్వాలు మారినప్పుడు అధికారులకు ఇంపార్టెన్స్ తగ్గిపోతూ ఉంటుంది. అయితే కొంతమంది అధికారులు ప్రభుత్వాలకు తగ్గట్టుగా మారకుండా.. తమకంటూ ఓన్ స్టైల్ క్రియేట్ చేసుకోవడమే ఇక్కడ ఇబ్బందికరంగా మారుతుంది. స్మిత.. ఆమ్రపాలి వీరిద్దరూ సమర్థవంతమైన అధికారులు. రాజకీయ కారణాలవల్ల పోస్టులు లభించకపోవడంతో దీర్ఘకాలం సెలవులో ఉన్నారు ఇటువంటి అధికారులకు పోస్టింగులు లభించకపోవడం ఒకరకంగా ప్రజలకు ఇబ్బంది. సమర్థత ఉన్న అధికారులు దీర్ఘకాలం విశ్రాంతి తీసుకుంటే ప్రజా సమస్యలు పరిష్కారం కావడం దాదాపు అసాధ్యం.

# డబుల్‌డెక్ కారిడార్ డీపీఆర్ రెడీ



హైదరాబాద్, : హైదరాబాద్?ముంబయి జాతీయ రహదారిలో చందానగర్?గంగారం వద్ద ఫ్లైఓవర్‌పై మెట్రో వయాడక్ట్ ఉండేలా డబుల్‌డెక్ డిజైన్‌ను ఔఊం‌ఎ, ఊఓఖీఓ సంయుక్తంగా ఖరారు చేశాయి. మియాపూర్?పటాన్‌చెరు మెట్రో విస్తరణతో సమన్వయం చేసేందుకు ఈ నమూనాను ప్రతిపాదించారు. మరోవైపు ఎల్బీనగర్?హయత్‌నగర్‌లోనూ డబుల్‌డెక్ నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి కోరుతున్నారు. అయితే అక్కడ మెట్రో అలైన్‌మెంట్ ఇప్పటికే సర్వీస్ రోడ్డు వెంట ఖరారై,డీపీఆర్ కేంద్రానికి చేరడంతో మార్పులు చేస్తే ఆలస్యం, వ్యయం పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలో రోడ్డు, మెట్రో మౌలిక వసతులను సమన్వయంతో అభివృద్ధి చేసేందుకు మరో కీలక అడుగు పడింది. నగరం నుంచి ముంబయి వైపు వెళ్లే జాతీయ రహదారి మార్గంలో చందానగర్?గంగారం ప్రాంతం వద్ద డబుల్‌డెక్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్‌ను జాతీయ రహదారుల సంస్థ, హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ సంయుక్తంగా ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒకే కారిడార్‌లో రహదారి ఫ్లైఓవర్‌తో పాటు దాని పైన మెట్రో వయాడక్ట్ నిర్మించేలా డిజైన్ రూపొందించారు. ప్రస్తుతం మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మెట్రోరైలు విస్తరణకు ప్రతిపాదనలు ఉన్నాయి. ఇదే మార్గంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు జాతీయ రహదారుల సంస్థ ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని చేపడుతోంది. ఒకే ప్రాంతంలో భవిష్యత్తులో రోడ్డు ఫ్లైఓవర్, మెట్రో మార్గాలను వేర్వేరుగా నిర్మిస్తే భూసేకరణ, స్థల లభ్యత, నిర్మాణ వ్యయం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీంతో రెండు ప్రాజెక్టులను సమన్వయం చేసి డబుల్‌డెక్ రూపంలో నిర్మించాలనే ఆలోచనకు ప్రాధాన్యం లభించింది. ఫ్లైఓవర్ నిర్మించాల్సిన ప్రాంతాల్లో భవిష్యత్తులో మెట్రో విస్తరణ ఉంటే ముందుగానే డబుల్‌డెక్ నమూనాను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గతంలో సూచించారు. కింద రహదారి వాహనాల కోసం ఫ్లైఓవర్, దాని పైన మెట్రో వయాడక్ట్ ఉండే విధంగా ఈ నిర్మాణం ఉంటుంది. నాగ్‌పూర్‌లో ఇలాంటి డబుల్‌డెక్ కారిడార్‌ను దేశంలోనే తొలిసారిగా నిర్మించారు. ఒకే మార్గంలో రెండు రవాణా వ్యవస్థలకు స్థలం కల్పించడం ద్వారా భూసేకరణ అవసరాన్ని తగ్గించడంతో పాటు నగరాల్లో పరిమిత స్థలాన్ని సమర్థంగా వినియోగించుకోవచ్చన్నది ఈ నమూనా ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ మార్గంలోనూ డబుల్‌డెక్ నిర్మించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టుబడుతున్నారు. అయితే చందానగర్?గంగారం మార్గంతో పోలిస్తే ఇక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఎల్బీనగర్?హయత్‌నగర్ మెట్రో విస్తరణకు సంబంధించిన అలైన్‌మెంట్‌ను ఇప్పటికే సర్వీస్ రహదారి వెంబడి ప్రతిపాదించారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఇప్పుడు ఈ అలైన్‌మెంట్‌ను మార్చి ఫ్లైఓవర్‌పై మెట్రోను ఏర్పాటు చేసేలా డబుల్‌డెక్ నమూనాను అమలు చేస్తే ఇప్పటికే సిద్ధం చేసిన డీపీఆర్‌లో మార్పులు చేయాల్సి ఉంటుంది. డీపీఆర్‌లో మార్పులు, కొత్త డిజైన్, సాంకేతిక పరిశీలనలు, అనుమతుల ప్రక్రియ కారణంగా ప్రాజెక్టు అమలులో జాప్యం జరిగే అవకాశం ఉందని మెట్రోరైలు అధికారులు మంత్రికి వివరించినట్లు సమాచారం. అదనంగా నిర్మాణ వ్యయం కూడా పెరిగే అవకాశముందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన మెట్రో అలైన్‌మెంట్‌ను కొనసాగిస్తే పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని వారు సూచించినట్లు తెలిసింది. మరోవైపు హైదరాబాద్ మెట్రో రెండోదశకు కేంద్ర అనుమతులు త్వరలో వచ్చే అవకాశం ఉందన్న ఆశాభావం ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమవుతోంది. మరో రెండు నెలల్లో రెండోదశకు సంబంధించిన అనుమతులు వస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆశాభావం వ్యక్తం చేసిన నేపథ్యంలో, మెట్రో మార్గాల తుది అలైన్‌మెంట్, ఫ్లైఓవర్లతో సమన్వయం వంటి అంశాలు కీలకంగా మారాయి. భవిష్యత్తులో ట్రాఫిక్ పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని రహదారి, మెట్రో ప్రాజెక్టులను సమగ్రంగా ప్రణాళిక చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు

# హైదరాబాద్ ట్రాఫిక్, అధిక ఉష్ణోగ్రతలు

## ఏటా 200 గంటలు నష్టపోతున్న నగరవాసులు



హైదరాబాద్, : హైదరాబాద్‌వాసులకు ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న రాత్రి ఉష్ణోగ్రతలు కొత్త సమస్యగా మారాయి. తాజా అధ్యయనాల ప్రకారం హైదరాబాద్ నగర ప్రజలు ఈ రెండు సమస్యలతో ఏటా 200 గంటలు నష్టపోతున్నారని తేలింది. ట్రాఫిక్ కారణంగా ఏడాదికి సుమారు 123 గంటలు కోల్పోతుండగా.. రాత్రి అధిక ఉష్ణోగ్రతల కారణంగా మరో 75 గంటల నిద్రను కోల్పోతున్నారని వెల్లడైంది. ఇక హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ స్థాయి 55.5 శాతంగా ఉన్నట్లు తేల్చింది. వాహనాల పెరుగుదల, రహదారుల కొరత, ప్రజా రవాణా సామర్థ్యం, వాతావరణ మార్పులు ఈ సమస్యలకు ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. హైదరాబాద్‌లో జీవనం రోజురోజుకూ వేగంగా మారుతున్నా.. నగరవాసులు మాత్రం భారీగా సమయాన్ని నష్టపోతున్నారు. ఒకవైపు రోడ్లపై పెరుగుతున్న ట్రాఫిక్ గంటల కొద్దీ సమయాన్ని మింగేస్తుండగా.. మరోవైపు రాత్రివేళ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు నగరవాసులకు నిద్రను దూరం చేస్తున్నాయి. తాజా అధ్యయనాల ప్రకారం హైదరాబాద్‌వాసులు ట్రాఫిక్ రద్దీ, వేడి రాత్రుల కారణంగా ఏడాదికి దాదాపు 200 గంటల సమయాన్ని కోల్పోతున్నారని వెల్లడైంది. అంటే ప్రతీ సంవత్సరం 8 రోజులకు పైగా సమయం హైదరాబాద్ నగర జీవన పరిస్థితుల కారణంగా వృథా అవుతున్నట్టేనని తేలింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ తాజా రిపోర్ట్ ప్రకారం హైదరాబాద్‌లో ప్రయాణికులు తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ కారణంగా ఏడాదికి సుమారు 123 గంటలు కోల్పోతున్నారని తేలింది. ఇది 5 రోజులకు సమానం. నగరంలో ట్రాఫిక్ రద్దీ స్థాయి 55.5 శాతంగా నమోదైంది. సాధారణంగా 10 కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి సగటున 32.37 నిమిషాలు పడుతుండగా.. సాయంత్రం రద్దీ వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. అదే 10 కిలోమీటర్ల ప్రయాణానికి సగటున 39.5 నిమిషాలు పడుతున్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. హైదరాబాద్‌లో వాహనాల సంఖ్య భారీగా పెరగడం ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో ఒకటిగా నిపుణులు చెబుతున్నారు. నగరంలో వాహనాల సంఖ్య దాదాపు 80 లక్షలకు చేరినట్లు ఒక అంచనా ఉంది. దీంతో గత దశాబ్దంలో వాహనాల సంఖ్య దాదాపు రెట్టింపు అయినప్పటికీ.. అందుకు అనుగుణంగా రహదారుల విస్తరణ, ప్రజా రవాణా సామర్థ్యం పెరగలేదని నిపుణులు పేర్కొంటున్నారు. మహానగరాల్లో ట్రాఫిక్ వేగం గంటకు 25 నుంచి 30 కిలోమీటర్ల మధ్య ఉండటం ఆదర్శంగా భావిస్తే.. హైదరాబాద్‌లో సగటు వేగం 15 కిలోమీటర్లకు మాత్రమే పరిమితమవుతోందని తేలింది. ఇక సాయంత్రం వేళ పీక్ అవర్స్‌లో ఇది 10 కిలోమీటర్లకు కూడా పడిపోతోందని రిటైర్డ్ ఇంజనీర్ టి సత్యనారాయణరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌వాసులు సమయాన్ని కోల్పోవడం కేవలం రోడ్లపైనే ఆగిపోవడం లేదు. రాత్రివేళ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కూడా నగరవాసులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అమెరికాకు చెందిన క్లైమేట్ సెంట్రల్ సంస్థ 1,338 నగరాలపై నిర్వహించిన విశ్లేషణలో హైదరాబాద్‌లో అధిక రాత్రి ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు ఏడాదికి సుమారు 75 గంటల నిద్రను కోల్పోతున్నట్లు తేల్చింది. ఇందులో సుమారు 7 గంటల నిద్ర నష్టానికి నేరుగా వాతావరణ మార్పులే కారణమని ఈ అధ్యయనం అంచనా వేసింది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏడాదికి సగటున 56 గంటల నిద్ర కోల్పోతుండగా.. హైదరాబాద్‌లో ఈ సంఖ్య 75 గంటలుగా ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 2020 నుంచి 2025 వరకు ఉన్న డేటాను విశ్లేషించిన ఈ అధ్యయనం వెల్లడించిన వివరాల ప్రకారం దక్షిణ భారతదేశంలోని ప్రజలు వేడి రాత్రుల కారణంగా ఏడాదికి 70 నుంచి 90 గంటల వరకు నిద్ర కోల్పోతున్నారని తేలింది. పట్టణ ప్రాంతాల్లో కాంక్రీట్ భవనాలు, తారు రోడ్లు పగటి వేడిని ఎక్కువగా గ్రహించి రాత్రివేళ నెమ్మదిగా విడుదల చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో సూర్యాస్తమయం అయిన తర్వాత కూడా నగరాల్లో ఉష్ణోగ్రతలు త్వరగా తగ్గకపోవడం వేడి సమస్యను మరింత తీవ్రం చేస్తోంది. పని వేళలు, ఒత్తిడి, ఆరోగ్య పరిస్థితులు, కెఫైన్ వినియోగం, వెలుతురు, శబ్దం, బెడ్‌రూమ్ పరిస్థితులు,

# 71 లక్షల మంది ఓట్ల తొలగింపు

## ముగిసిన ఎస్ఐఆర్ డెడ్‌లైన్.. తుది జాబితాపై తీవ్ర ఉత్కంఠ



హైదరాబాద్, : తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని 3.38 కోట్ల మంది ఓటర్లలో దాదాపు 71 లక్షల మంది ఓటర్లు అన్‌కలెక్టబుల్ కేటగిరీలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగానికి పైగా హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనే ఉన్నట్లు వెల్లడైంది. ఇక నేటితో ఎస్ఐఆర్ గడువు ముగియడంతో ఇప్పుడు ఫారాల పరిశీలన, ధ్రువీకరణ అనంతరం తుది ఓటర్ల జాబితా ఎలా ఉండబోతోందన్న దానిపై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించేందుకు ఇచ్చిన గడువు ముగిసింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 71 లక్షల మంది ఓటర్ల వివరాలపై ఇప్పుడు తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ ఓటర్లను అన్‌కలెక్టబుల్ కేటగిరీలో గుర్తించిన నేపథ్యంలో.. తుది ఓటర్ల జాబితాలో వీరి పేర్లు కొనసాగుతాయా లేక తొలగిస్తారా అనేది కీలకంగా మారింది. తెలంగాణలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. సుమారు 70.8 లక్షల మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని లేదా సేకరించలేని కేటగిరీలో ఉన్నట్లు తాజా గణాంకాలు వెల్లడించాయి. ఈ సంఖ్య రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో దాదాపు 21 శాతానికి సమానమని ఎన్నికల సంఘం గణాంకాలు పేర్కొంటున్నాయి. వీరిలో సుమారు 9.1 లక్షల మంది మరణించినవారు ఉండగా.. 10.3 లక్షల మంది గైర్హాజరు లేదా ఆచూకీ లభించని వారిగా గుర్తించారు. మరో 43 లక్షల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయినట్లు.. 6.6 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఇప్పటికే అన్‌కలెక్టబుల్ కేటగిరీలోకి వచ్చే ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియ ఉంటుందని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే గడువు ముగియగా.. ప్రక్రియ పూర్తి అయ్యే సమయానికి మరిన్ని ఎన్యుమరేషన్ ఫారాలు అందే అవకాశం ఉండటంతో తుది తొలగింపు సంఖ్యలో మార్పు రావచ్చని భావిస్తున్నారు. ఆగస్ట్ 9వ తేదీ నాటికి సుమారు 3.2 లక్షల ఫారాలు మాత్రమే డిజిటలైజ్ కావాల్సి ఉండగా.. మిగిలిన ప్రక్రియను అధికారులు పూర్తి చేయనున్నారు. ఎస్ఐఆర్‌లో అత్యధికంగా అన్‌కలెక్టబుల్ ఫారాలు నమోదైన ప్రాంతంగా గ్రేటర్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం నిలిచింది. హైదరాబాద్, మేడ్చల్–మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాలు కలిపి సుమారు 41.5 లక్షల అన్‌కలెక్టబుల్ ఫారాలు నమోదు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 70.8 లక్షలతో పోలిస్తే ఇవి దాదాపు 58.6 శాతానికి సమానం. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల వివరాలను సేకరించడంలో అనేక ఇబ్బందులు ఎదురైనట్లు తెలుస్తోంది. అద్దె ఇళ్లలో ఉండేవారు తరచూ ఇళ్లను మార్చడం.. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం.. మూసివేసిన ఇళ్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో ఓటర్లను గుర్తించడం కష్టంగా ఉండటం, మరణించిన ఓటర్ల పేర్లు కొనసాగడం వంటి కారణాలు అన్‌కలెక్టబుల్ కేసులు పెరగడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. మరోవైపు ఉత్తర, పశ్చిమ తెలంగాణలో ఓటర్ల వివరాల్లో అనామలీస్ (వివరాల్లో తేడా ఉండటం) శాతం ఎక్కువగా నమోదైంది. జిల్లా స్థాయిలో ఆదిలాబాద్‌లో 28.5 శాతం ఓటర్ల వివరాల్లో అనామలీస్ గుర్తించారు. నిజామాబాద్‌లో 27.4 శాతం, నిర్మల్‌లో 26.1 శాతం, మెదక్‌లో 24.6 శాతం, కామారెడ్డిలో 23.9 శాతం, సంగారెడ్డిలో 23.8 శాతం నమోదు అయ్యాయి. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా చూస్తే ఆదిలాబాద్‌లో 30.4 శాతం అనామలీస్‌తో అత్యధికంగా ఉండగా.. నారాయణఖేడ్‌లో 29.3 శాతం, నిజామాబాద్ అర్బన్‌లో 28.4 శాతం, షాద్‌నగర్‌లో 28.3 శాతం, నిర్మల్‌లో 28.29 శాతం, నిజామాబాద్ రూరల్‌లో 28.1 శాతం నమోదయ్యాయి. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటివరకు సుమారు 2.64 కోట్ల ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేసి.. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ధ్రువీకరించినట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇది రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 78.1 శాతానికి సమానం. ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు గడువు ముగియడంతో ఇప్పుడు అధికారుల తదుపరి చర్యలపై దృష్టి నెలకొంది. ఇప్పటికే అందిన ఫారాల పరిశీలన, డేటా ధ్రువీకరణ, అభ్యంతరాలు–దరఖాస్తుల పరిశీలన వంటి ప్రక్రియల తర్వాతే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయన్నది స్పష్టమవుతుంది.

# రీల్ టీచర్స్..?!

**ఖమ్మం,** : ఆమె పేరు గౌతమి రాథోడ్. పేరుకు తగ్గట్టుగానే అందంగా ఉంటుంది. గొంతు కూడా శ్రావ్యంగా ఉంటుంది. పైగా గవర్నమెంట్ టీచర్. రీల్స్ చేయడం ఆమె చాలా ఇంట్రెస్ట్. తాను పనిచేస్తున్న స్కూల్లో రీల్స్ చేసేది.రీల్స్ ద్వారా ఆమె సోషల్ మీడియాలో విపరీతంగా పాపులారిటీ సంపాదించుకుంది. సెలబ్రిటీ అయిపోయింది. అనుసరించే వారు కూడా భారీగా ఉండటంతో ఆమె రేంజ్ పెరిగిపోయింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. వచ్చిన ఫేమ్ ద్వారా ఆమె కొన్ని ప్రవేట్ సంస్థలకు ప్రచారం చేస్తున్నట్టు విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయి. దీంతో విద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగారు. విచారణ నిర్వహించారు. ఆమెను సస్పెండ్ చేశారు.ఇటీవల ఆమెకు పోస్టు లభించింది. విధుల్లోకి వెళ్లాల్సిన ఆమె సోషల్ మీడియా ద్వారా ఒక వీడియో రిలీజ్ చేశారు. తన ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఆమె నిర్ణయం ఒక రకంగా సంచలనం కలిగించింది. ఆమె రీల్స్ చేస్తున్నప్పుడు తోటి ఉద్యోగులు హేళనకు గురిచేసారట. ఆమెను ఇబ్బంది పెట్టారట. తట్టుకోలేక కష్టపడి సాధించిన ఉద్యోగాన్ని వదులుకున్నానని గౌతమి సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేసింది. తాను స్కూల్లో.. విద్యార్థులకు పాఠాలు చెప్పే సమయంలో ఎటువంటి రీల్స్ చేయలేదని ఆమె స్పష్టం చేసింది. ఒకవేళ తాను అలా రీల్స్ చేసి ఉంటే విద్యార్థులు లేదా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తనమీద ఫిర్యాదు చేసి ఉండేవారు కదా అంటూ ఆమె ప్రశ్నించారు.అప్పట్లో గౌతమి మీద విద్యాశాఖ సస్పెన్షన్ వేటు వేసినప్పుడు.. దానిని తొలగించాలని ఆమె ఏకంగా ఆరు నెలల పాటు విద్యాశాఖ కార్యాలయం చుట్టూ తిరిగింది. చైతన్య జై ని ఆమెను కనీసం పట్టించుకోలేదు. తనను మనిషిలా కూడా చూడలేదని గౌతమి



తన సెల్ఫీ వీడియోలో వాపోయింది. ఒక దశలో చైతన్య ఆమెను ఉద్దేశించి నువ్వు నా దగ్గరికి రావద్దు.. వెళ్లిపో అంటూ గట్టిగా కేకలు వేశారని గౌతమి సోషల్ మీడియాలో వాపోయింది. తన మీద ఆరు నెలలపాటు సస్పెన్షన్ వేటి వేసినప్పుడు తోటి ఉపాధ్యాయులు.. ఉపాధ్యాయ సంఘాలు కనీసం అండగా నిలబడలేదని గౌతమి వాపోయింది.సరిగ్గా 6 నెలల క్రితం గౌతమి గురించి తెలంగాణ వ్యాప్తంగా చర్చ నడిచింది. రీల్స్ టీచర్గా ఆమె పేరు పొందింది. అయితే వచ్చిన పేరును ఆమె ఒక ప్రైవేట్ సంస్థ ప్రమోషన్ కోసం ఉపయోగించుకుంది. అందువల్ల విద్యాశాఖ అధికారులు ఆమె వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుపట్టారు. అంతేకాదు ఆమెను సస్పెన్షన్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో ఈయన వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది. చివరికి ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి వచ్చింది.

# బీఆర్ఎస్ పార్టీని ఆక్రమించడమే లక్ష్యంగా బీజేపీ

**వరంగల్** : తెలంగాణలో సంచలనాలు సృష్టించేందుకు బీజేపీ పదునైన వ్యూహానికి పదును పెట్టింది. ఢిల్లీ వేదికగా జరిగిన ఒక కీలక ఉన్నత స్థాయి భేటీలో, తెలంగాణ కమలనాథులకు పార్టీ అధిష్ఠానం అత్యంత స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. పదేళ్ల పాటు అధికారంలో ఉండి, విపక్షంలోకి వెళ్లాక తీవ్రమైన సవాళ్లతో సతమతమవుతున్న బీఆర్ఎస్ పార్టీని సంపూర్ణంగా ఆక్రమించడమే లక్ష్యంగా బీజేపీ అడుగులు వేస్తోంది. గులాబీ పార్టీ నైతిక ధైర్యం దెబ్బతీసి, తెలంగాణలో ఇకపై కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మధ్యనే పోరాటం సాగాలని దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు పార్టీ కేడర్ పనిచేయాలని స్పష్టం చేసింది.ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించడంలో బీఆర్ఎస్ ఎక్కడైతే వెనకబడుతోందో, ఆ ప్రతికూలతనే తమ రాజకీయ అవకాశంగా మలుచుకోవాలని బీజేపీ యోచిస్తోంది. ప్రజాపోరాటాల్లో బీఆర్ఎస్కు ఎలాంటి మైలేజ్ దక్కకుండా చెక్ పెడుతూ, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే ఏకైక నిజమైన విపక్షం తమదేనని నిరూపించుకోవాలని భావిస్తోంది. విద్యార్థులు, రైతులు, చేతివృత్తుల వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, ఆరు గ్యారెంటీలు, రైతు రుణాలు, నిరుద్యోగ భృతి, మహిళా పథకాల అమలులో క్షేత్రస్థాయిలో వ్యక్తమవుతున్న అసంతృప్తిని క్షేత్రస్థాయి ఆందోళనల ద్వారా ఆయుధంగా మలచుకోవాలని అధిష్ఠానం పిలుపునిచ్చింది. కాంగ్రెస్ హామీలు ఉత్తుత్తివేనని, ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ మోడల్ మాత్రమే శాశ్వతమని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన్ ఎజెండాకొంతకాలంగా తెలంగాణ బీజేపీని వేధిస్తున్న అంతర్గత విభేదాలపై కేంద్ర నాయకత్వం సీరియస్ క్లాస్ తీసుకుంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కమిటీ సభ్యులు తమ వ్యక్తిగత ప్రయోజనాలు, వ్యాఖ్యలను పక్కనబెట్టి ఒకే టీమ్గా పనిచేయాలని స్పష్టం చేసింది. ఒకరిపై ఒకరు బహిరంగ విమర్శలు చేసుకుంటే ఉ



పేక్షించేది లేదని తేల్చిచెప్పిన నేతలు, సమష్టి నాయకత్వంతో పోరాడితేనే 2028లో అధికార పీఠం సాధ్యమవుతుందని మార్గదర్శనం చేశారు.కేవలం అర్బన్ ఏరియాలకే పరిమితం కాకుండా గ్రామ పంచాయతీల నుంచి పార్టీ నెట్వర్క్ను బలపరచాలని ఆదేశించారు. త్వరలో జరగబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలను సెమీఫైనల్స్గా భావించి సమరశంఖం పూరించనున్నారు. మత ఆధారిత రిజర్వేషన్లు, ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయంపై కాంగ్రెస్ను నిలదీస్తూనే, సనాతన ధర్మ పరిరక్షణను ఎజెండాగా మార్చుకోవాలని సూచించారు. అదే సమయంలో కేంద్రం నుంచి తెలంగాణకు అందిన ఎయిమ్స్, కాజీపేట వ్యాగన్ తయారీ యూనిట్, ఎలివేటెడ్ కారిడార్లు, జాతీయ రహదారుల నిధుల వివరాలను గడపగడపకూ చేరవేయనున్నారు.ఈ ఢిల్లీ భేటీతో తెలంగాణలో బీజేపీ వ్యూహం రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. బీఆర్ఎస్ను గతంగానూ, కాంగ్రెస్ను వైఫల్యంగానూ చిత్రీకరిస్తూ.. బీజేపీ మాత్రమే రాష్ట్ర భవిష్యత్తు అనే నరేటివ్ను బలంగా తీసుకెళ్లాలని కమల దళం యుద్ధానికి సిద్ధమవుతోంది.

# 2028 గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్



**హైదరాబాద్** : 2028 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మళ్లీ అధికారంలోకి రావడమే ఏకైక లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సరికొత్త సంస్థాగత వ్యూహానికి తెరలేపింది. సాధారణంగా కేడర్కు ఇచ్చే పార్టీ పదవులను ఈసారి నేరుగా గెలిచిన ప్రజాప్రతినిధులకే కట్టబెడుతోంది. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీతో మళ్లీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే వ్యక్తం చేస్తున్న ధీమా వెనుక ఈ పక్కా సంస్థాగత ప్రణాళికే కారణమని తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ప్రక్షాళన ప్రక్రియను పార్టీ అధిష్టానం ఏడాది కిందటే ప్రారంభించింది. జనవరి 2024లో ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికైన బి. మహేష్ కుమార్ గౌడ్కు సెప్టెంబర్ 2024లో టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత కీలక పదవుల్లో ప్రజాప్రతినిధులకు పెద్దపీట వేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నల్గొండ ఎంపీ కె.రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయని రాజేందర్ రెడ్డి, సి.వంశీకృష్ణలకు కట్టబెట్టింది. అలాగే టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుదా ఎమ్మెల్యేలు వేడ్మ బొజ్జు, డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి, డాక్టర్ మట్ట రాగమయిలను నియమించింది..పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్ష పదవులను కూడా ప్రజాప్రతినిధులకే కేటాయించారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్యను టీపీసీసీ ఓబీసీ సెల్ ఛైర్మన్గా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఎస్సీ సెల్ ఛైర్మన్గా, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ను ఎస్టీ సెల్ అధిపతిగా నియమించారు. నాగర్కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ బాధ్యతలు వహించారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి పేరును పరిశీలించినప్పటికీ, వ్యక్తిగత కారణాలతో ఆమె తిరస్కరించడంతో వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణను ఆ పదవిలో నియమించారు.ఇటీవల భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్గా నియమించగా, జిల్లా స్థాయిలోనూ ఐదుగురు ఎమ్మెల్యేలను డీసీసీ అధ్యక్షులుగా నియమించారు. వారిలో బీర్ల ఐలయ్య, మేడిపల్లి సత్యం, చిక్కుడు వంశీకృష్ణ, వేడ్మ బొజ్జు , ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఉన్నారు.ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు పార్టీ బాధ్యతలు ఇవ్వడం వెనుక ఉన్న సామాజిక, రాజకీయ కారణాలను టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపక్షాల విమర్శలను, ఆరోపణలను బలంగా ఎదుర్కోవాలంటే అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు ముందుకు రావడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. పవర్ ఉన్న నేతలు కౌంటర్ ఇచ్చినప్పుడే దానికి ప్రాధాన్యత, విలువ ఉంటాయి. పదవులతో పాటు జవాబుదారీతనం, బాధ్యత పెరుగుతాయి. ఇది క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందనేది కాంగ్రెస్ పార్టీ ఆలోచనగా ఉంది.పార్టీ అధిష్టానం త్వరలోనే ఎంపీలు లేదా ఎమ్మెల్యేల నుంచి కనీసం ఇద్దరిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమించే ఆలోచనలో ఉంది. ప్రస్తుతం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు ఈ రేసులో బలంగా వినిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో కేవలం పార్టీ పదవులే కాకుండా, ప్రభుత్వం తరపున ఇచ్చే పలు కీలక నామినేటెడ్ పోస్టులను కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అప్పగించి, పార్టీ సంస్థాగత పునాదులను రాష్ట్రవ్యాప్తంగా మరింత పటిష్టం చేయాలనేది కాంగ్రెస్ ప్రణాళిక

# 12 ఏళ్లలో రైటాఫ్ రుణాల విలువ రూ. 10 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ,** : బ్యాంకులు, ఆర్థిక సంస్థలు పెద్ద పెద్ద వ్యాపారులకు, కార్పొరేట్లకు, ఇతర సర్వీస్ సెక్టార్లో బారోవర్లకు పెద్ద మొత్తంలో లోన్లు ఇస్తుంటాయి. ఇక్కడ చాలా మంది తిరిగి చెల్లించక మొండి బకాయిలు పెద్ద మొత్తంలో పేరుకుపోతుంటాయి. వీటిని బ్యాంకింగ్ పరిభాషలో నాన్ పెర్ఫామింగ్ అసెట్స్ అంటారు. ఇక బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తాము ఇచ్చిన లోన్లను తిరిగి రాబట్టుకోవడం కష్టమనిపిస్తేవాటిని బ్యాంకులు తాత్కాలికంగా రద్దు చేస్తుంటాయి. దీనినే లోన్ రైటాఫ్ (లోన్లు సాంకేతికంగా రద్దు) అని పిలుస్తారు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే రైటాఫ్ చేసినంత మాత్రాన లోన్లు రద్దయినట్లు కాదు. ఇది రుణ మాఫీ ఏ మాత్రం కాదు. లోన్ రికవరీ కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటాయి. అయితే బ్యాలెన్స్ షీట్ నుంచి మాత్రమే ఈ లోన్లను తొలగిస్తారు. ఇక్కడ నిరర్థక ఆస్తుల్ని తగ్గించుకునేందుకు, లాభదాయకత చూయించుకునేందుకు బ్యాంకులు చేసే సాంకేతిక ప్రక్రియనే లోన్ రైటాఫ్ అంటారు.ఇక ఇలా గత 12 ఏళ్లలో చూస్తే ఇలా పెద్ద కార్పొరేట్ రుణ గ్రహీతలకు ఇచ్చిన దాదాపు రూ. 9.95 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు వెల్లడించింది. ఇక్కడ రుణాల్ని రైటాఫ్ చేయడం అంటే రుణ గ్రహీతలకు అప్పును మాఫీ చేసినట్లు కాదని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, లోక్సభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ వివరాల్ని వెల్లడించారు. ఇక బ్యాంకుల రుణ రైటాఫ్లో గత కొన్నేళ్లుగా గణనీయమైన మార్పు కనిపిస్తోందని గణాంకాలు చెబుతున్నాయి.బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల్లో అత్యధిక మొత్తం 2018-19 ఆర్థిక సంవత్సరంలో నమోదైంది. ఆ ఏడాదిలో ఏకంగా రూ. 1,48,753 కోట్ల రుణాల్ని బ్యాంకులు సాంకేతికంగా రద్దు చేశాయి.



తర్వాతి సంవత్సరాల్లో చూస్తే రైటాఫ్ చేసిన రుణాల సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చింది. కిందటి 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 20,485 కోట్ల రుణాల్ని రైటాఫ్ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. 2018-19తో పోలిస్తే 2025-26 లో రైటాఫ్ చేసిన రుణాల మొత్తం భారీగా తగ్గింది. ఇక గత 12 ఏళ్ల లెక్కల్ని చూస్తే మాత్రం దాదాపుగా రైటాఫ్ రుణాల విలువ రూ. 10 లక్షల కోట్లకు చేరడం గమనార్హం.చాలా మంది మాత్రం రుణాల రైటాఫ్ అంటే రుణ మాఫీగా భావిస్తుంటారు. కానీ ఈ రెండూ ఒకటి కాదు. బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్లను సరిచేసుకునేందుకు, మొండి బకాయిల్ని పుస్తకాల నుంచి తొలగించేందుకు రైటాఫ్ ప్రక్రియను ఉపయోగిస్తుంటాయి. ఇక్కడ రైటాఫ్ చేసినా బ్యాంకులు వర్తించే నిబంధనలు, చట్టపర మార్గాల ప్రకారం ఆ లోన్లను తిరిగి వసూలు చేసేందుకు చర్యలు కొనసాగించవచ్చు. చెల్లింపులు చేయకపోతే రుణాలు మొండి బకాయిలుగా మారతాయి. అలాంటి ఖాతాలపై బ్యాంకులు రికవరీ చర్యలు చేపడతాయి. అయితే కొన్ని సందర్భాల్లో లోన్ తిరిగి వసూలు చేయడం కష్టంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లోనే నిబంధనలకు అనుగుణంగా బ్యాంకులు లోన్లను రైటాఫ్ చేయొచ్చు.

# ఎయిర్ పోర్ట్ ఎఫెక్ట్...

# ఆ 30 గ్రామాలకు కనెక్టివిటీ కట్

**అదిలాబాద్, ఆగస్టు 6 :** ఆదిలాబాద్లో ప్రతిపాదిత ఎయిర్పోర్టు నిర్మాణం కోసం భూసేకరణలో అనుకుంట ప్రధాన రహదారి కూడా చేరనుండటంతో 30 గ్రామాలకు కనెక్టివిటీ లేకుండా పోతుంది. దీంతో ప్రత్యామ్నాయంగా కచికంటి మీదుగా కొత్త బైపాస్ నిర్మించనున్నారు. 66 అడుగుల వెడల్పుతో రూపొందనున్న ఈ రహదారి కోసం ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. బంగారుగూడ, కచికంటి మీదుగా జిల్లా కేంద్రానికి సులభంగా చేరుకునేలా ఈ మార్గాన్ని అభివృద్ధి చేయనున్నారు. విమానాశ్రయ నిర్మాణం కారణంగా రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నారు.ఆదిలాబాద్లో ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణంతో జిల్లాలో రహదారి వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. విమానాశ్రయం కోసం చేపట్టనున్న భూసేకరణలో ప్రస్తుతం వేలాది మంది వినియోగిస్తున్న అనుకుంట ప్రధాన రహదారి కూడా చేరనుండటంతో అధికారులు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుపై దృష్టి సారించారు. దాదాపు 30 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా కొత్త బైపాస్ రహదారిని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ పట్టణం నుంచి ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని కచికంటి గ్రామానికి వెళ్లేందుకు శ్రీరాంకాలనీ, కుమ్మరివాడ, విమానాశ్రయ స్థలానికి ఆనుకుని ఉన్న ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ మీదుగా ప్రయాణిస్తున్నారు. విమానాశ్రయ నిర్మాణంతో ఈ మార్గం మూసివేయబడే అవకాశం ఉండటంతో కచికంటి నుంచి బంగారుగూడ ప్రధాన రహదారిని అనుసంధానించే కొత్త రహదారిని నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం కచికంటి గ్రామ సమీపంలో కొత్త బైపాస్ నిర్మించి, అక్కడ అవసరమైన భూసేకరణ చేపట్టనున్నారుకొత్త రహదారిని 66 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ మార్గం ద్వారా బంగారుగూడ, కచికంటి మీదుగా ఆదిలాబాద్ పట్టణానికి సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుంది. దీంతో విమానాశ్రయ నిర్మాణం వల్ల కలిగే రవాణా ఇబ్బందులు తగ్గడంతో పాటు భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని ఈ



రహదారిని రూపొందిస్తున్నారు. ఆదిలాబాద్ మండలంలోని యాపల్గూడ, రాముల్గూడ, కొత్తగూడ, యశ్వంత్గూడ, మత్తడిగూడ, బూర్నూర్, అడ్డగుట్ట, శివఘాట్, కుంభఝరి, టాక్లీ గ్రామాలతో పాటు సాత్నాల మండలంలోని రామాయి, జాముల్ధరి, న్యూరాంపూర్, సాత్నాల, సుందరగిరి, మాంగూర్ల, కాన్పమేడిగూడ, మేడిగూడ, జామ్ని, మారుగూడ, తోయగూడ, సైద్పూర్, సహేజ్, సాంగ్వి, జామ్డ గ్రామాల ప్రజలు నిత్యం ఈ దారినే వినియోగిస్తున్నారు. అదేవిధంగా గాదిగూడ మండలంలోని పరస్వాడ, లోకారి, గాదిగూడ గ్రామాల ప్రజలు కూడా జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి ఈ మార్గంపైనే ఆధారపడుతున్నారు.ఇవే కాకుండా ఆదిలాబాద్ అర్బన్ పరిధిలోని బంగారుగూడ, అనుకుంట గ్రామాల ప్రజలకు కూడా ఇదే ప్రధాన రహదారి. నార్నూర్, గాదిగూడ మండలాల్లోని మరికొన్ని గ్రామాల వాసులు కూడా ఆదిలాబాద్కు రావడానికి ఈ దారినే ఎక్కువగా ఉపయోగిస్తుండటంతో రోజూ ఆటోలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలతో ఈ మార్గం రద్దీగా ఉంటుంది. విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా అనుకుంట ప్రాంతం చుట్టూ ఉన్న వ్యవసాయ భూములను ప్రభుత్వం సేకరించనుంది. దీంతో ఖానాపూర్ సమీపంలోని అనుకుంట మలుపు నుంచి అనుకుంట గ్రామం వరకు ఉన్న ప్రస్తుత రహదారి విమానాశ్రయ పరిధిలోకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ప్రత్యామ్నాయ రాకపోకలు కల్పించేందుకు కొత్త రహదారి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంది.

# విద్యా వ్యవస్థ అంత దారుణమా...

**హైదరాబాద్,** : మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు లక్షా పదివేల మంది విద్యార్థులు వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పట్టాలు పొందుతున్నారు. కానీ ఈ పట్టాలు చేతపట్టుకుని బయటకు వస్తున్న యువతలో కేవలం పదిహేను శాతం మంది మాత్రమే పరిశ్రమల ప్రమాణాలకు సరిపోతున్నారు. మిగిలిన మెజారిటీ విద్యార్థులు కనీసం ప్రాథమిక కోడింగ్ లేదా కమ్యూనికేషన్ నైపుణ్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పరిస్థితిని ప్రస్తావిస్తూ కఠినమైన పదాలు వాడారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గతంలో కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరు నేతల మాటల శైలి వేరుగా ఉన్నప్పటికీ వారిద్దరి ఆవేదన వెనుక ఉన్న ప్రధాన కారణం మన విద్యావ్యవస్థలో నెలకొన్న తీవ్రమైన లోపమే.సాంకేతిక విద్య ఈ స్థాయికి దిగజారడానికి ప్రధాన కారణం విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారమయం కావడమే. గత కొన్ని సంవత్సరాలుగా పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రైవేట్ కళాశాలల్లో తగినంత మౌలిక వసతులు అసలే లేవు. ఆధునిక ప్రయోగశాలలు లేకపోవడం అలాగే అనుభవం ఉన్న నాణ్యమైన అధ్యాపకుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా దూసుకుపోతుంటే చాలా కాలేజీలు ఇంకా కాలం చెల్లిన సిలబస్నే బోధిస్తున్నాయి. ప్రశ్నాపత్రాలు కేవలం పుస్తకాల్లోని విషయాలను గుడ్డిగా గుర్తుపెట్టుకుని రాసే రీతిలోనే ఉంటున్నాయి. దీనివల్ల విద్యార్థుల్లో సమస్యలను స్వయంగా పరిష్కరించే ధోరణి పూర్తిగా కరువవుతోంది.తల్లిదండ్రులు తమ కష్టపడిన సంపాదనతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు సాయాన్ని కలిపి లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. పిల్లలను ఎంతో ప్రయాసపడి ఇంజినీరింగ్ చదివిస్తే డిగ్రీ పూర్తయ్యాక ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు రావడం లేదు. దీనితో నిరుద్యోగ యువత తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోతూ చివరకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారు. ఇంజినీరింగ్ పాసైన కుర్రాడు కనీసం చిన్న ఉద్యోగానికైనా సరిగ్గా వెళ్లలేకపోతున్నాడనే ఆవేదన పాలకులలో స్పష్టంగా కనిపిస్తోంది. నాయకులు చేసిన తీవ్రమైన



వ్యాఖ్యలలో ఎవరి మనోభావాలను కించపరచాలనే ఉద్దేశం లేదు. అక్కడ కనిపిస్తున్నది సమాజం ముందున్న ఒక స్పష్టమైన వాస్తవం.పరిశ్రమల అవసరాలకు తగ్గ ప్రాక్టికల్ నైపుణ్యాలు లేకపోవడం వల్ల యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన శిక్షణ లేని కారణంగా కనీసం ఒక చిన్న దరఖాస్తును కూడా సరిగ్గా రాయలేని స్థితిలో విద్యార్థులు బయటకు వస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి కేవలం విమర్శలు సరిపోవు కానీ సరైన ప్రణాళికలు అవసరం. కాలేజీలు కేవలం మార్కులు అలాగే సర్టిఫికెట్లు ఇచ్చే యంత్రాలుగా మారడం వల్ల సమాజానికి ఒరిగేది ఏమీ లేదు. సాంకేతిక రంగంలో ప్రపంచంతో పోటీపడే అర్హతలను అందించేలా విద్యాప్రమాణాలు పూర్తిగా మారాలి. అప్పుడే యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుంది.ప్రస్తుత తరానికి అర్థమయ్యేలా సులభమైన మంచి తెలుగులో మన విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసుకోవాలి. యువత కేవలం డిగ్రీ పత్రాల కోసం కాకుండా నిజమైన నైపుణ్యాలు సంపాదించే దిశగా అడుగులు వేయాలి. ప్రభుత్వం కూడా కాలం చెల్లిన సిలబస్ను మార్చి పరిశ్రమలకు కావాల్సిన కోర్సులను కాలేజీల్లో ప్రవేశపెట్టాలి. అప్పుడే ఈ రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ప్రపంచ వేదికపై గర్వంగా నిలబడగలుగుతాడు. నేటితరం యువతకు కావాల్సింది కేవలం డిగ్రీ కాదు కానీ అద్భుతమైన సృజనాత్మకత. ఈ దిశగా అందరూ కలిసికట్టుగా ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# జులైలో రూ.2.11లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు...

**న్యూఢిల్లీ :** జిస్‌టి వసూళ్లలో దేశం మరింత పురోగతిని సాధించింది. జులై నెలకు సంబంధించిన వసూళ్లను కేంద్ర ఆర్థిక శాఖ శనివారంనాడు విడుదల చేసింది. ఈ నెలలో మొత్తం రూ.2.11 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు నమోదైనట్లు వెల్లడించింది.
గత ఏడాది జులైతో పోలిస్తే ఇది 15.4 శాతం అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నెలవారీ జిఎస్‌టి వసూళ్లు రూ.2 లక్షల కోట్ల మార్క్‌ను దాటడం రెండోసారి. అంతకుముందు ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో రూ.2.43 లక్షల కోట్ల వసూళ్లు నమోదయ్యాయి.దేశీయ వ్యాపార లావాదేవీల నుంచి వచ్చిన పన్ను ఆదాయం 10.1 శాతం పెరిగి రూ.1.44 లక్షల కోట్లకు చేరుకుంది. అదే సమయంలో దిగుమతులపై లభించిన స్థూల పన్ను ఆదాయం 29 శాతం వృద్ధితో రూ.66,511 కోట్లకు పెరిగింది.
జులై నెలలో కేంద్ర జిఎస్‌టి రూ.39,835 కోట్లు, రాష్ట్ర జిఎస్‌టి రూ.47,881 కోట్లు, సమీకృత జిఎస్‌టి రూ.1.23 లక్షల కోట్లు నమోదయ్యాయి.
జులై నెలలో మొత్తం రూ.29,968 కోట్ల రీఫండ్లు జారీ అయినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. వాటిని మినహాయించిన తర్వాత నికర జిఎస్‌టి వసూళ్లు రూ.1.81 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. తెలంగాణలో రూ.5,819 కోట్ల జిఎస్‌టి వసూళ్లు నమోదైనట్లు వెల్లడించింది. ఇది గతేడాది జులైతో పోలిస్తే 19 శాతం పెరుగుదల. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో జులై నెలలో రూ.3,366 కోట్ల జిఎస్‌టి వసూలైనట్లు ప్రకటనలో పేర్కొంది.




## అధునాతన ఫీచర్లతో ఏథర్ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ఎంట్రీ?




ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ తన కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను 2026 ఆగస్టు 29న అధికారికంగా ఆవిష్కరించనున్నట్లు ప్రకటించింది. కంపెనీ అభివృద్ధి చేసిన కొత్త జూా ప్లాట్‌ఫామ్ ఆధారంగా రూపొందిన తొలి ప్రొడక్షన్ స్కూటర్ ఇదే కావడం విశేషం. ఇటీవల ఈ స్కూటర్ టెస్టింగ్ సమయంలో రోడ్లపై కనిపించడంతో దీనిపై ఆసక్తి మరింత పెరిగింది. జూా01 కాన్సెప్ట్ తరహా డిజైన్ టెస్టింగ్ సందర్భంగా కనిపించిన ఈ స్కూటర్ డిజైన్ 2025లో కంపెనీ ప్రదర్శించిన జూా01 కాన్సెప్ట్‌ను పోలి ఉండే అవకాశం ఉంది. ఈ ఏడాది ప్రారంభంలో దీనికి సంబంధించిన డిజైన్ పేటెంట్ కూడా దాఖలైంది. స్పై చిత్రాల ప్రకారం..స్కూటర్‌లో హ్యాండిల్‌బార్‌పై అమర్చిన హెడ్‌లైట్, ముందు భాగంలో వైడ్ ాజుణ ఱ=ా (డే టైమ్ రన్నింగ్ లైట్) వంటి ఆధునిక డిజైన్ ఎలిమెంట్స్ కనిపించనున్నాయి.
ఏథర్ 450 సిరీస్ తర్వాత కంపెనీ అభివృద్ధి చేసిన మొదటి పూర్తిగా కొత్త ప్లాట్‌ఫామ్ జూా ప్లాట్‌ఫామ్. భవిష్యత్తులో ఏథర్ విడుదల చేసే కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లన్నీ ఈ ప్లాట్‌ఫామ్‌పైనే తయారయ్యే అవకాశం ఉంది. ఈ ప్లాట్‌ఫామ్‌పై రూపొందే స్కూటర్ ధర రూ.1 లక్ష నుంచి రూ.1.25 లక్షల మధ్య ఉండే అవకాశముందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో బడ్జెట్ ఎలక్ట్రిక్ స్కూటర్ విభాగంలో ఏథర్ ఇతర కంపెనీలకు గట్టి పోటీ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది ప్రారంభంలో ఏథర్ తన 450శ, 450 అపెక్స్ మోడళ్ల కోసం ఇన్ఫినిట్ క్రూజ్ ఫీచర్‌ను పరిచయం చేసింది. జనవరి 2025 నుంచి విడుదలైన పాత 450శ, 450 అపెక్స్ మోడళ్లలో కూడా ఈ ఫీచర్ అందుబాటులో ఉంది. ఈ ఫీచర్ వల్ల కలిగే ప్రయోజనాలు చూస్తే: 1. హైవేలపై అధిక వేగంలో సౌకర్యవంతమైన రైడింగ్ 2. గుంతలు, ఎత్తుపల్లాలున్న రోడ్లపై తక్కువ వేగంలో మెరుగైన నియంత్రణ 3. కొండ ప్రాంతాల్లో సులభమైన డ్రైవింగ్ అనుభవం.

# బయటి తిండిపై తగ్గనున్న భారం...



**న్యూఢిల్లీ :** హోటళ్లు, రెస్టారెంట్లు, తదితర వాణిజ్య సంస్థలకు ఊరట లభించింది. 19 కిలోల వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్‌పై ధరలను రూ.192 తగ్గిస్తున్నట్టు చమురు మార్కెటింగ్ సంస్థలు శనివారం ప్రకటించాయి. ఇరాన్ యుద్ధం, పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల కారణంగా కొంతకాలంగా వరుసగా పెరిగిన ధరలు.. తాజాగా తగ్గుముఖం పడుతున్నాయి. ఇటీవలి కాలంలో కమర్షియల్ సిలిండర్‌పై ఇది వరుసగా రెండో తగ్గింపు కావడం విశేషం. జులైలో వాణిజ్య సిలింబర్ ధరలను రూ.183 తగ్గించిన సంగతి తెలిసిందే.
శనివారం మరో రూ.192 రూపాయలను తగ్గించారు. దీంతో ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.202 తగ్గి రూ.2,728కు చేరింది. కోల్‌కతాలో రూ.209 తగ్గి రూ.2,872.50కి చేరింది. మరోవైపు ఐదు కిలోల మార్కెట్ ధరకు సరఫరా చేసే సిలిండర్‌ను రూ.808 నుంచి రూ.762కు తగ్గించారు. ముంబై, చెన్నై, హైదారాబాద్ సహా ఇతర ప్రధాన నగరాల్లో కూడా గణనీయంగా ధరలు తగ్గాయి. అయితే ఈ తగ్గింపు వాణిజ్య వినియోగ సిలిండర్లకే పరిమితం. గృహ వినియోగదారులు ఉపయోగించే 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులూ చేయలేదు. దీంతో సాధారణ కుటుంబాలకు ఈసారి ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఇక విమాన ఇంధన ధరలను లీటర్‌పై రూ.5 పెంచినట్లు ఇంధన సంస్థలు వెల్లడించాయి. ఇప్పటి వరకు రూ.110 ఉన్న ధర పెంచిన తర్వాత రూ.115కు పెరిగింది.

# యుపిఐ లావాదేవీల్లో సరికొత్త రికార్డు




**న్యూఢిల్లీ :** దేశంలో యుపిఐ లావాదేవీల జోరు కొనసాగుతూ... తాజాగా అది సరికొత్త రికార్డును సృష్టించింది. జులైలో రూ.29.88లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి.
ఈ మేరకు శనివరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. గతేడాది ఇదే నెలతో పోల్చితే 22శాతం అదనంగా లావాదేవీలు జరిగినట్లు ఎన్‌పిసిఐ వెల్లడించింది. అయితే విలువ పరంగా అది 19శాతంగా తెలిపింది
జులైలో రోజుకు సగటుగా 96వేల కోట్ల లావాదేవీలు జరిగినట్లు తెలిపింది. దేశంలో పట్టణాలు, నగరాల్లోనే కాకుండా గ్రామీణ స్థాయిలోకి సైతం యుపిఐ లావాదేవీలు చొచ్చుకు పోవడం వల్లే ఇది సాధ్యమైందని పేమెంట్స్ కార్పొరేషన్ ప్రకటనలో పేర్కొంది. రీఛార్జ్‌ల కోసం కూడా ప్రజలు డిజిటల్ లావాదేవీలనే ఉపయోగిస్తున్నారని వివరించింది.

## నిస్సాన్ టెక్టన్ వర్సెస్ హ్యుందాయ్ క్రెటా..ఏది బెస్ట్..?




రూ.15 లక్షల బడ్జెట్‌లో కొత్త మిడ్-సైజ్ ఎస్‌యూవీ కొనుగోలు చేయాలనుకునే వారికి నిస్సాన్ టెక్టన్, హ్యుందాయ్ క్రెటా రెండు బలమైన ఎంపికలుగా నిలుస్తున్నాయి. ఇటీవల మార్కెట్లోకి వచ్చిన నిస్సాన్ టెక్టన్ ఆకర్షణీయమైన డిజైన్, అత్యాధునిక ఫీచర్లు, మెరుగైన భద్రతతో దృష్టిని ఆకర్షిస్తుండగా..హ్యుందాయ్ క్రెటా మాత్రం ఎన్నో ఏళ్లుగా విశ్వసనీయ పనితీరు, బలమైన సర్వీస్ నెట్‌వర్క్‌తో వినియోగదారుల ఆదరణ పొందుతోంది. మరి ఈ రెండింటిలో ఏ ఎస్‌యూవీ మీకు బెస్ట్ ఛాయిస్ అవుతుందో చూద్దాం.
నిస్సాన్ టెక్టన్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ.10.49 లక్షలు. టాప్ వేరియంట్ ధర రూ.18.59 లక్షల వరకు ఉంది. హ్యుందాయ్ క్రెటా ప్రారంభ ధర రూ.10.91 లక్షలు కాగా, టాప్ వేరియంట్ రూ.20.11 లక్షల వరకు అందుబాటులో ఉంది. డిజైన్ పరంగా టెక్టన్ బోల్డ్, మస్క్యులర్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఇందులో పెద్ద ఫ్రంట్ గ్రిల్, ాజుణ ఱ=ాం, కనెక్టెడ్ టెయిల్‌లైట్స్, 18 అంగుళాల అలాయ్ వీల్స్ ఉన్నాయి. హ్యుందాయ్ క్రెటా మాత్రం ప్రీమియం, ఫ్యామిలీ-ఫ్రెండ్లీ డిజైన్‌తో కనిపిస్తుంది.
నిస్సాన్ టెక్టన్ ఇంటీరియర్ ట్రై-టోన్ థీమ్, సాఫ్ట్-టచ్ మెటీరియల్స్, 48 కలర్ అంబియెంట్ లైటింగ్‌తో ప్రీమియం అనుభూతిని అందిస్తుంది. ఇందులో డ్యూయల్ 10.25 అంగుళాల డిస్‌ప్లేలు, పవర్డ్ టెయిల్‌గేట్, వెంటిలేటెడ్ సీట్లు, 700 లీటర్ల భారీ బూట్ స్పేస్ ఉన్నాయి. మరోవైపు..హ్యుందాయ్ క్రెటా కూడా ఫీచర్ల విషయంలో ఏమాత్రం తగ్గదు. ఇందులో డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పెద్ద టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, దీశింవ సౌండ్ సిస్టమ్, వైర్‌లెస్ ఛార్జింగ్, పానోరమిక్ సన్‌రూఫ్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి.
ఈ రెండు ాఖఎల్లోనూ 6 ఎయిర్‌బ్యాగ్స్, 360 డిగ్రీ కెమెరా, పలు అధునాతన భద్రతా ఫీచర్లు ఉన్నాయి. అయితే నిస్సాన్ టెక్టన్ కు 5-స్టార్ దీచీజూాా సేఫ్టీ రేటింగ్ లభించడం ప్రత్యేక ఆకర్షణ. అదనంగా లెవెల్-2ాణూాా, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (జూాజ), హిల్ డిసెంట్ కంట్రోల్ వంటి సేఫ్టీ ఫీచర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇంజిన్, మైలేజ్ నిస్సాన్ టెక్టన్ లో టర్బో పెట్రోల్ ఇంజిన్ మాత్రమే లభిస్తుంది. ఇందులో 1.0-లీటర్, 1.3-లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఎంపికలు ఉన్నాయి. ఇవి మెరుగైన పవర్, టార్క్‌ను అందిస్తాయి. అలాగే హ్యుందాయ్ క్రెటాలో పెట్రోల్, టర్బో పెట్రోల్, డీజిల్ మూడు ఇంజిన్ ఆప్షన్లు ఉన్నాయి. ముఖ్యంగా ఎక్కువ దూరాలు ప్రయాణించే వారికి డీజిల్ వేరియంట్ మెరుగైన మైలేజ్‌ను అందించే అవకాశం ఉంది.
ఏ ఎస్‌యూవీ కొనుగోలు చేయాలి? మీకు స్టైలిష్ డిజైన్, అత్యుత్తమ భద్రత, పెద్ద బూట్ స్పేస్, లేటెస్ట్ టెక్నాలజీ ముఖ్యమైతే నిస్సాన్ టెక్టన్ మంచి ఎంపిక కావచ్చు. అయితే డీజిల్ ఇంజిన్ ఎంపిక, విశ్వసనీయ సర్వీస్ నెట్‌వర్క్, ఇప్పటికే మార్కెట్లో నిరూపితమైన పనితీరు కోరుకునే వారికి హ్యుందాయ్ క్రెటా ఇప్పటికీ బలమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది.


## ఆండ్రాయిడ్ ఆటో యూజర్లకు గుడ్‌న్యూస్.. సరికొత్త ఫీచర్..



ఆండ్రాయిడ్ ఆటో వినియోగదారులు ఎంతగానో ఎదురుచూస్తున్న సరికొత్త ఫీచర్ ఎట్టకేలకు గూగుల్ తీసుకొసతోంది. బీటా అప్‌డేట్ ద్వారా గూగుల్ మ్యాప్స్‌లో లైవ్ స్పీడ్ లిమిట్ మీటర్‌ను రోల్ అవుట్ చేసత?ోంది. దీంతో, ఇక నుంచి వాహన స్పీడ్ లిమిట్ సలువుగా తెలుసుకోవచ్చు. చాలా కాలం నంచి ఈ ఫీచర్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోనర్ యూజర్లకు దర్శనమిస్తోంది. 2024లో యాపిల్ కార్‌ప్లేకు తీసుకురాగా, ఇప్పుడు ఆండ్రాయిడ్ ఆటో యూజర్లకూ అందుబాటులోకి రానుంది.
ఇకపై ఆండ్రాయిడ్ ఆటోపై గూగుల్ మ్యాప్స్ ఇంటర్‌ఫేస్‌లో నేరుగా వాహన స్పీడ్ దర్శనమిస్తుంది. లైవ్ స్పీడో మీటర్ ద్వారా వాహన ప్రస్తుత వేగాన్ని తెలుసుకోవచ్చు.
కారు ఇన్‌స్ట్రుమెంట క్లస్టర్ను స్విచ్ చేయకుండానే వాహన వేగాన్ని పర్యవేక్షించుకోవచ్చు. మలుపుల వద్ద దిశానిర్దేశాలను గమనించొచ్చు. ఇందుకోసం ఆండ్రాయిడ్ ఆటో లేటెస్టు బీటా వర్షన్‌ను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే, ఈ ఫీచర్ ఇప్పటికే పరిమిత యూజర్లకు అందుబాటులోకి రాగా, దశలవారీగా త్వరలోనే అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నారు.

## ఫ్లిప్‌కార్ట్‌లో ఆర్డర్ చేస్తే నెట్‌ఫ్లిక్స్‌లో బంపర్ ఆఫర్

ఇకామార్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్, ఓటిటి వేదిక నెట్‌ఫ్లిక్స్ వినియోగదారులకు శుభవార్త చెప్పాయి. తన ప్లస్ లాయల్టీ మెంబర్లకు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా మొబైల్‌ప్లాన్ అందించాలని నిర్ణయించింది. ఆగస్టు 1 నుంచి క్రొగా రివార్డ్ పథకాన్ని ప్రారంభించాలని, దాన్ని నెలవారీ షాపింగ్ ఆధారంగా వర్తింప చేయనున్నట్లు శుక్రవారంనాడు ప్రకటించాయి. నెలలో నాలుగు సార్లు రూ.299, ఆ పైన అధికంగా షాపింగ్ చేసిన వారికి ఇది ఉచితంగా లభించనుంది. అయితే ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో షాపింగ్ చేయాల్సి ఉంటుంది. నాలుగో ఆర్డర్ పూర్తి కాగానే నెల రోజుల పాటు మొబైల్ ప్లాన్ అమల్లోకి వస్తుంది. ఫ్లిప్‌కార్ట్ సభ్యులు కాని వారు కూడా ఈ మొబైల్ ప్లాన్‌కు అర్హులేనని ప్రకటించాయి.




# మార్కెట్లోకి ఐక్యూ జెడ్11 లైట్...



ఐక్యూ సంస్థ భారత్‌లో జెడ్11 లైట్ 5జి స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించింది. దీని ప్రారంభ ధర రూ.17,999 కాగా, ఈ నెల 30 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి.
ఈ ఫోన్‌లో 6.74 అంగుళాల 120 హెర్ట్జ్ డిస్‌ప్లే, 1200 నిట్స్ బ్రైట్‌నెస్, 6500 ఎంఎహెచ్ బ్యాటరీ, 44డబ్లు ఫ్లాష్‌ఛార్జ్ సదుపాయం ఉన్నాయి. ఈ ఫోన్‌లో మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. దీనిలో 50ఎంపి సోనీ కెమెరా, ఐపి65 డస్ట్, వాటర్ రెసిస్టెన్స్, అనేక ఎఐ ఫీచర్లు ఉన్నాయి.

# 'అలియాస్ రుక్మిణి' ప్రారంభం




నేచురల్ స్టార్ నాని సమర్పణలో తెరకెక్కిన 'కోర్ట్ - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ఘన విజయానంతరం ఆయన యూనానిమస్ ప్రొడక్షన్స్ రెండో చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు.

నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ దేవసోత్ దర్శకత్వం వహిస్తున్నారు. దీప్తి గంటా నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'అలియాస్ రుక్మిణి' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ చిత్రాన్ని తాజాగా సాంప్రదాయ పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి నాని క్లాప్ కొట్టగా, నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

నాని తండ్రి గంటా రాంబాబు, నిర్మాత వెంకట్ బోయనపల్లి స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. 'కోర్ట్' దర్శకుడు రామ్ జగదీష్, శైలేష్ కొలను కలిసి తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ "జయం, ఇష్క్, గుండెజారి గల్లంతయ్యిందే వంటి సినిమాల్లో నితిన్‌ను ప్రేక్షకులు ఎంతగా ప్రేమించారో మనందరికీ తెలుసు. ఇప్పుడు 'అలియాస్ రుక్మిణి'తో మరోసారి ఆయనను ప్రేమించేలా చేసే సినిమా చేస్తున్నామనే నమ్మకం ఉంది. ఇది చాలా అందమైన ప్రేమకథ"అని అన్నారు. ఈ వేడుకలో హీరో నితిన్, దర్శకుడు మురళీకాంత్ దేవసోత్, నిర్మాత దీప్తి గంటా, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ పాల్గొని మాట్లాడారు.

## ఇకపై ఎవరి అనుమతి అవసరం లేదు!



ఇకపై ఎవరి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదు.. ప్రశాంతత తనని వెతుక్కుంటూ వచ్చిందని చెబుతోంది అందాల తార అనుపమ పరమేశ్వరన్. జయాపజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యమైన పాత్రల్ని ఎంచుకుంటూ ఎప్పటికప్పుడు సరికొత్త కథలతో ప్రేక్షకుల్ని పలకరిస్తున్న నాయికీమె. సామాజిక మాధ్యమాల్లో ఎప్పుడూ చురుకుగా ఉండే అనుపమ.. ఇటీవల తన వ్యక్తిగత జీవితం గురించి వెల్లడిస్తూ భావోద్వేగభరితమైన క్యాప్షన్‌తో ఓ పోస్ట్ పెట్టింది. "కొన్నిసార్లు ప్రశాంతతని పొందాలంటే కొన్నింటిని వదిలేయాల్సి ఉంటుంది. ఈరోజు ఆ ప్రశాంతత నన్ను వెతుక్కుంటూ వచ్చింది. ఇప్పట్నుంచి ఏం చేయలన్నా నా గొంతుని, జీవితాన్ని నేనే ఎంచుకుంటాను. ఇకపై ఎవరి అనుమతులు అవసరం లేదు. భయాలు లేవు. కేవలం నన్ను నేను తిరిగి వెతుక్కుంటూ.. దాదాపు మర్చిపోయిన జీవితంతో ప్రేమలో పడతాను. నాకు అండగా నిలిచి, నమ్మి, నా జీవితాన్ని ఎంతో ప్రేమతో నింపినందుకు అభిమానులందరికీ థ్యాంక్స్. నాకు అత్యంత అవసరమైన సమయంలో మీ ప్రతి సందేశం, ప్రార్థనలు నన్ను చేరాయి. నన్ను తిరిగి నా దారిలో నడిపించినందుకు యూనివర్స్‌కి థ్యాంక్స్. చివరికి ఏమాత్రం సంకోచించకుండా నాదైన జీవితాన్ని స్వేచ్ఛగా ఎంచుకుంటాన"ని రాసుకొచ్చింది.


అలానే వేరొకరి అనుమతి, పాటల ఎంపిక, క్యాప్షన్‌ల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఇలా పోస్టులు పెట్టడం సరదాగా ఉందని పేర్కొంది. అనుపమ త్వరలో శర్వానంద్ హీరోగా తెరకెక్కుతున్న 'భోగి' సినిమాలో కందుల సులోచన రాణి పాత్రలో కనిపించనుంది. భయాలు లేవు. కేవలం నన్ను నేను తిరిగి వెతుక్కుంటూ.. దాదాపు మర్చిపోయిన జీవితంతో ప్రేమలో పడతాను. నాకు అండగా నిలిచి, నమ్మి, నా జీవితాన్ని ఎంతో ప్రేమతో నింపినందుకు అభిమానులందరికీ థ్యాంక్స్.

## అందరినీ సర్‌ప్రైజ్ చేసే చిత్రం...



సక్సెస్‌ఫుల్ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై నిర్మించిన పీరియడ్ క్రైమ్ డ్రామా 'కెజెక్యూ' (కింగ్ - జాకీ - క్వీన్). 1990ల నాటి నేపథ్యం లో సాగే ఈ చిత్రంలో 'దసరా', 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రాలతో గుర్తింపు పొందిన దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తున్నారు. వీరితో పాటు నూతన నటుడు శశి ఓదెల, యుక్తి తరేజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గత ఏడాది కన్నుమూసిన దర్శకుడు కెకె(కిరణ్ )కి ఇది చివరి చిత్రం. ఈ చిత్రం ఆగస్టు 7న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ "సినిమా చూసి బయటకు వచ్చేటప్పుడు కింగ్, జాకీ, క్వీన్ పాత్రలు మీకు గుర్తుండిపోతాయి. ఈ సినిమా అందరినీ ఖచ్చితంగా సర్‌ప్రైజ్ చేస్తుంది"అని అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీకాంత్ మాట్లాడు తూ "ఈ సినిమా స్క్రిప్ట్ స్టేజ్ నుంచే నేను ఈ ప్రాజెక్ట్‌తో ఉన్నాను. కిరణ్ మనందరినీ విడిచి వెళ్లిపోవడం చాలా బాధాకరం.

## 'సుధీర్స్ జోకర్' లో గాయత్రీ దేవిగా




సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తు న్న కొత్త సినిమా 'సుధీర్స్ జోకర్'. బిగ్ బాస్ ఫేమ్ అయేషా ఈ చిత్రంతో హీరోయిన్ గా పరిచయం కాబోతోంది. ఈ చిత్రంలో అభిరామి, మురళీ శర్మ, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, విష్ణు ఓయ్, మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆనంద మీడియా బ్యానర్ పై ప్రొ డ్యూసర్స్ శ్రీనివాసులు పి.వి., విజయ్ డొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు.

## బీట్‌రూట్, దానిమ్మ రసం ఆరోగ్యానికి ఏది మంచిది?



నేటి కాలంలో అధిక రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్ అనేది చాలా మందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్య. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్‌లకు ప్రధాన కారణంగా మారుతోంది. ఆరోగ్యకరమైన బరువును పాటించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు కొన్ని ఆహారాలు, డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బీపీని కొంత వరకు నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఇటీవల కాలంలో రక్తపోటు నియంత్రణ కోసం దానిమ్మ రసం, బీట్‌రూట్ రసం అనే రెండు సహజ నివారణలు బాగా ప్రాచుర్యం పొందాయి. దానిమ్మ రసం: దానిమ్మ పండ్లలో పాలీఫెనాల్ యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథోసైనిన్లు, ఎల్లాగిటానిన్లు వంటి యాంటీఆక్సిడెంట్లు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు రక్త నాళాల ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. దానిమ్మ రసం తాగడం వల్ల ధమనుల స్థితిస్థాపకత మెరుగుపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది అథెరోస్క్లెరోసిస్ నుండి రక్షణ కల్పిస్తుంది. బీట్‌రూట్ రసం: బీట్‌రూట్‌లో సహజంగా నైట్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరం యొక్క మొత్తం రక్త ప్రసరణను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నైట్రేట్లు రక్త నాళాలను విస్తరించడానికి సహాయపడతాయి, తద్వారా రక్త ప్రసరణ సులభం అవుతుంది. బీట్‌రూట్ బీటాలైన్‌లు వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. అదనంగా ఒక కప్పు బీట్‌రూట్ రసం రోజువారీ అవసరాలలో 16 శాతం ఫోలేట్‌ను అందిస్తుంది. ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణం, డిఎన్ఎ సంశ్లేషణకు చాలా అవసరం. ఏది బెస్ట్?: రెండు రకాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని పరిశోధనలు చెబుతున్నప్పటికీ అధిక రక్తపోటును తగ్గించడంలో బీట్‌రూట్ రసం ఒక అడుగు ముందు ఉంది. బీట్‌రూట్‌లో ఉండే అధిక నైట్రేట్ కంటెంట్ కారణంగా ఇది రక్త నాళాలను విశ్రాంతి స్థితికి తీసుకువచ్చి, రక్త ప్రసరణను వేగవంతం చేస్తుంది. ఇది రక్తపోటు స్థాయిలను సమర్థవంతంగా, దీర్ఘకాలికంగా నియంత్రించడానికి సహాయపడుతుంది. అధిక బిపీ సమస్య ఉన్నవారు, తమ రక్త ప్రసరణను మెరుగుపరుచుకోవడానికి, బీపీని నియంత్రణలో ఉంచుకోవడానికి బీట్‌రూట్ రసాన్ని తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమమైన మార్గంగా నిపుణులు సూచిస్తున్నారు.

## ముఖంపై ఈ లక్షణాలు కనిపిస్తే ఫ్యాటీ లివర్ ఉన్నట్లే



కాలేయం మొత్తం బరువులో 5 నుంచి 10 శాతం కొవ్వు పెరిగితే దానిని ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. ఈ సమస్యని మొదట్లోనే గుర్తించడం చాలా ముఖ్యం. లేదంటే లక్షణాలు పెరిగి లివర్ ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది. అయితే, మొదట్లో లక్షణాలు కనిపించవు. సమస్య ఉందో లేదో కొన్నిసార్లు మనం ముఖాన్ని చూసి చెప్పొచ్చు. ఈ లక్షణాలన్నీ మిగతా సమస్య లక్షణాల్లానే ఉంటాయి. అలా అని నిర్లక్ష్యం చేస్తే లివర్ ఫెయిల్ అవకాశం ఉంటుంది. అందుకే, ముందుగానే అలర్ట్ అవ్వండి. ఈ లక్షణాల గురించి న్యూట్రిషనిస్ట్ కృష్ణవేణి క్లియర్‌గా చెబుతున్నారు. ముఖంతో పాటు బాడీలో కనిపించే కొన్ని లక్షణాలను చూసి కూడా సమస్యని ఇట్టే కనిపెట్టొచ్చు. అలాంటి లక్షణాలు ఏంటి, సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వచ్చాక తగ్గేందుకు ఏం చేయాలి? ఇలాంటి అన్నీ వివరాలు తెలుసుకోండి. సాధారణంగా ఏదైనా సమస్య ఉంటే ముఖం డల్‌గా కనిపిస్తుంది. స్కిన్ గ్లో తగ్గుతుంది. ఏదో పాలిపోయినట్లుగా రంగు తగ్గినట్లుగా, నీరసంగా ఉంటుంది. ఇలా ఉంటే మనం ముందుగానే అలర్ట్ అవ్వాలి. వీటితో పాటు మన బాడీలో కొన్ని లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే ముఖం వాపుగా ఉంటుంది. ముఖంలో నీరంతా చేరి వాచినట్లుగా ఉంటుంది. ఇంతకు ముందు లక్షణానికి, దీనికి కాస్తా తేడా ఉన్నప్పటికీ రెండు కూడా ఫ్యాటీ లివర్ ఉందని సూచించే లక్షణాలే. ముఖం ఉన్న రంగు కంటే డిఫరెంట్‌గా కనిపిస్తుంది. పసుపు రంగులో కనిపిస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే ముఖమంతా వాపు, ఉబ్బినట్లుగా ఉండడమే కాకుండా రంగు కూడా మారుతుంది. కళ్ళ చుట్టూ కూడా డార్క్ సర్కిల్స్ వస్తాయి. ముఖమంతా జిడ్డు పేరుకుపోయి యాక్నే లేదా ఎర్రబడడం వంటి లక్షణాలన్నీ కనిపిస్తాయి. దీంతో పాటు దురద, డ్రైగా మారడం, డార్క్ ప్యాచెస్ వంటివన్నీ కనిపిస్తాయి. దీంతో పాటు డబుల్ చిన్ కనిపిస్తుంది. దవడ కింద మరో భాగం వేలాడినట్లుగా ఉంటుంది. మెడ, అండర్ ఆర్మ్స్ భాగాల్లో నల్లగా మారతాయి. వీటితో పాటు స్పైడర్ వీన్స్ వంటిసమస్యలు వస్తాయి. ఇంతకుముందులా ఉన్నట్లు ముఖం, చర్మ భాగాలు ఉండవు. అన్నింటిలోనూ మార్పులు స్పష్టంగా కనిపిస్తాయి. వీటితో పాటు మిగతా లక్షణాలుబెల్లీ పెరిగిపోతుంది. జీర్ణ సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎప్పటికీ నీరసంగా ఉంటారు.

## రొమ్ము క్యాన్సర్ లక్షణాలను గుర్తించడం ఎలా..?



ప్రస్తుతం మహిళల్లో అత్యంత సాధారణంగా కనిపిస్తున్న క్యాన్సర్‌లలో రొమ్ము క్యాన్సర్ ముందు వరుసలో ఉంది. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళల్లో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కానీ ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయమవుతుంది. అందుకే రొమ్ముల్లో వచ్చే మార్పులను స్వయంగా పరిశీలించడం, ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. ఇలా చేయడం వల్ల చాలా మంది మహిళలు ఈ వ్యాధి నుంచి కోలుకుంటున్నారు. రొమ్ము క్యాన్సర్‌కు ప్రధాన లక్షణాలలో ఒకటి రొమ్ములో గడ్డలు లేదా ఏదో భాగం గట్టిగా అనిపించడం. ఇది తరచూ నొప్పి లేకుండా ఉంటుంది, కానీ గుర్తించకపోతే క్రమంగా పెరిగి సమస్యగా మారుతుంది. అలాగే చంకల కింద గడ్డలు కనిపించడం కూడా ముఖ్యమైన సంకేతం. ఇవి లింఫ్ నోడ్స్‌లో క్యాన్సర్ వ్యాప్తి చెందినట్లు సూచిస్తాయి. ఇంకా రొమ్ము చర్మం రంగు మారడం లేదా మసకబారడం, ఆరెంజ్ తొక్కలా మారడం వంటివి కూడా గమనించాలి. ఈ మార్పులు సాధారణంగా కనిపించకపోయినా, వచ్చినప్పుడు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. చను మొన ప్రాంతంలో మార్పులు కూడా రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించినవే.

## పరోటా, పన్నీర్ తింటే ఆరోగ్యానికి ముప్పేనా...?



రుచికి ప్రాధాన్యం ఇస్తూ చాలామంది ఇష్టంగా తినే పరోటా ం పన్నీర్ కలయిక ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా షుగర్, కొలెస్ట్రాల్, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు ఈ ఆహారాన్ని తరచూ తీసుకోవడం ప్రమాదకరమని సూచిస్తున్నారు. వైద్యుల వివరాల ప్రకారం, పరోట తయారీలో ఉపయోగించే మైదా, అధిక నూనె

శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. గుండెపై భారం పడే అవకాశం ఉంది. ఈ రెండూ కలిసి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగడంతో పాటు బరువు కూడా పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రత్యేకంగా పట్టణ ప్రాంతాల్లో ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు పెరుగుతున్న నేపథ్యంలో యువతతో పాటు మధ్య వయస్సు వారిలో కూడా షుగర్, బీపీ, కొలెస్ట్రాల్ సమస్యలు ఎక్కువవుతున్నాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరోట ం పన్నీర్‌ను రోజూ లేదా తరచూ తీసుకోవడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే మైదా ఆధారిత ఆహారాల స్థానంలో గోధుమ చపాతీ, జొన్న లేదా రాగి రొట్టెలు తీసుకోవాలని, పన్నీర్‌ను కూడా లో-ఫ్యాట్ రూపంలో పరిమితంగా మాత్రమే వినియోగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com